RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 08.02.2025 | సంపుటి : 11 | సంచిక : 210 | పేజీలు : 12 | వెల: రూ. 4/-

తెలంగాణ — Simultaneously Published from Hyderabad & Karimnagar — ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




## స్థానిక ఎన్నికల తర్వాత మంత్రివర్గ విస్తరణ

### అధిష్టానానిదే తుదినిర్ణయం.. మేం పేర్లు సూచించలేం..!

- విపక్షాల నేతల కేసులో చట్టం తనపని తాను చేస్తుంది
- త్వరగా అరెస్ట్ చేసి జైలుకు పంపాలనే ఆలోచన మాకు లేదు
- చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :

తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయమన్నారు. తాను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదని, ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తామని తెలిపారు. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదని, సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని చెప్పారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశామన్నారు. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందని, పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు.

తాను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారు. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే మిగతా 2లో..



ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కొత్త కార్యవర్గం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన హైకమాండ్ కసరత్తు చేస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో హైకమాండ్ అలర్ట్ అయింది. దీంతో, పదవుల విషయంలో కీలక నిర్ణయానికి సిద్దమైంది. మంత్రి పదవుల ఖరారు పైన కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ నేతలకు కీలక సూచనలు చేసింది. హైకమాండ్ తో చర్చలు ముఖ్యమంత్రి రేవంత్ పార్టీ ముఖ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. పార్టీ నేత కేసీ వేణుగోపాల్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. కుల గణన పైన నివేదికను సమర్పించారు.

### రాష్ట్రంలో ద్వితీయ తృతీయశ్రేణి నగరాల్లో పారిశ్రామికవాడలు

- పరిశ్రమల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2

### 'యూజీసీ ముసాయిదాను వ్యతిరేకిస్తున్నాం'.. మంత్రి శ్రీధర్ బాబు

10

## రేషన్ కార్డు రానివారికి శుభవార్త

### మీ సేవా కేంద్రాల్లో మళ్లీ దరఖాస్తులు చేసుకోండి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన**



హైదరాబాద్, (జనంసాక్షి) :


తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. లబ్దిదారుల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని మీ సేవ కమిషనర్ను పౌరసరఫరాలశాఖ కోరింది. కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా డిమాండ్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్త కార్డుల జారీ ప్రారంభించినప్పుడు.. ఎంపిక చేసిన గ్రామాల్లో సుమారు లక్ష కార్డులను పంపిణీ చేసింది. ఇప్పటికీ చాలా మంది కొత్త రేషన్కార్డులు కావాలని, ఉన్న కార్డుల్లో మార్పులు చేర్పులు చేయాలని కోరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వార్డు, గ్రామ సభలు, ప్రజా పాలనలో భాగంగా సుమారు 10 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికీ దరఖాస్తుల వెల్లువ కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మీ సేవ కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మీ సేవ కమిషనర్ను కోరింది. రేషన్ కార్డులకు సంబంధించిన డేటాబేస్ ను మీ సేవతో అనుసంధానం చేయాలని ఎన్ఐసీని ప్రభుత్వం ఆదేశించింది. లబ్దిదారులు ఇప్పటికే ఇచ్చిన దరఖాస్తులన్నీ ప్రభుత్వం వద్ద ఉన్నాయని, దరఖాస్తు చేయని వారు మాత్రమే మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసింది.

## జమ్మూలో 8మంది మిలిటెంట్ల కాల్చివేత

శ్రీనగర్, (జనంసాక్షి) :

భారత్లోకి అక్రమంగా ప్రవేశించాలన్న పాక్ ఉగ్రవాదుల కుట్రలను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. నియంత్రణ రేఖను దాటేందుకు యత్నిస్తుండగా ఏడుగురు చొరబాటుదారులను హతమార్చాయి. మృతుల్లో పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్ లోని పూంఛ్ జిల్లాలో గల కృష్ణ ఘాటి సెక్టార్లో ఫిబ్రవరి 4-5 మధ్యరాత్రి వేళ ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. నియంత్రణ రేఖ ను దాటి భారత ఫార్వర్డ్ పోస్టు దాడికి యత్నిస్తున్న పాకిస్థాన్ మిగతా 2లో..



## ఓటర్ల జాబితాలో జిమ్మిక్కులు

**కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు?**

**ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :

మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవ కలు జరిగాయని రాహుల్ గాంధీ శుక్రవారంనాడు మీడియా సమావేశంలో ఆరోపించారు. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాహుల్ మాట్లాడుతూ, విపక్ష పార్టీలన్నీ కలిసి మహారాష్ట్ర ఎన్నికల్లో పోరాడాయని, ఈ ఎన్నికలకు సంబంధించి కొంత సమాచారం మీడియా దృష్టికి తెస్తున్నామని అన్నారు. ఓటర్లు, ఓటర్ల జాబితాను తాము సమగ్రమంగా అధ్యయనం చేశాయమని, పలు అవకతకవలు జరిగినట్టు కనుగొన్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరిగాయని, ఈ 5 నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి మిగతా 2లో..

### రాతపూర్వకంగా స్పందిస్తాం

**రాహుల్ ఆరోపణలపై ఈసీ**

న్యూఢిల్లీ : మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తామని, దేశవ్యాప్తంగా ఒకేలా తామూ అనుసరించిన విధానపరమైన అంశాలతో త్వరలోనే లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తామని తెలిపింది.

## హైస్పీడ్‌లో హైడ్రా కూల్చివేతలు

- అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యటన
- పలు లేఔట్లపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో స్థానికంగా పరిశీలన
- ఐలాపురం, చక్రపురి కాలనీలో న్యాయం చేయాలంటూ బాధితుల విన్నపాలు



12

### గృహరుణ వినియోగదారులకు గుడ్‌న్యూస్

**రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు**

- ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం
- వివరాలు వెల్లడించన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

2




## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

### ముఖ్యమంత్రి సొంత ఇలాకాలోనే ఆకలితో విద్యార్థులు

- ఎక్స్ వేదికగా ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్



"పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 7(జనంసాక్షి) :


ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లి దండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు మిగతా 2లో..



### కుంభమేళాలో మరో అగ్ని ప్రమాదం

**అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది**

2




### ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ, (జనంసాక్షి) :

ఆమ్ ఆద్మీ పార్టీని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.15 కోట్ల చొప్పున ఆఫర్ చేశారంటూ ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ మిగతా 2లో..

## విదేశాలకు మళ్లీ మోడీ

**అమెరికా, ఫ్రాన్స్ పర్యటలనకు షెడ్యూల్ ఖరారు**


న్యూఢిల్లీ, (జనంసాక్షి) :

ప్రధాన నరేంద్ర మోడీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారం తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు. "ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి మిగతా 2లో..



## మ్యూచువల్ 'ఎవాల్యుయేషన్'

- ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం
- 400 మంది ట్రైనీలకు లేఆఫ్ ప్రకటన




2

## వెనక్కి మరో 487 మంది

- తిరిగి పంపించే జాబితాలో భారతీయులు
- విదేశాంగశాఖకు అమెరికా సమాచారం

2

### అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య

- పాస్‌పోర్ట్ సీజ్ చేయడంతో అవమానంతో బలవన్మరణం
- ఓ వైపు చదువుతూనే.. మరోవైపు న్యూయార్క్‌లో పార్ట్‌టైమ్ జాబ్

3



## చర్చిద్దాం.. రండి!

**ఆర్టీసీ కార్మికులను ఆహ్వానించిన సర్కారు**

హైదరాబాద్, (జనంసాక్షి) :

టీజీఎస్‌ఆర్టీసీని కార్మిక శాఖ చర్చలకు ఆహ్వానించిది. ఆర్టీసీ యాజమాన్యాన్ని కూడా ఈ నెల 10న చర్చలో పాల్గొనాలని పిలిపించింది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆపరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రాన్ని కార్మిక సంఘాల నేతలు అందించారు ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, మిగతా 2లో..



## ..మరో 487 మంది

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7(జనంసాక్షి) :** అక్రమ వలసదారులను తరలింపు ప్రక్రియను జోరుగా కొనసాగిస్తున్న అమెరికా ఇప్పటికే 104 మంది భారతీయులను వెనక్కి పంపించింది. ఈ క్రమంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసినట్లు పేర్కొంది. వలసదారులను సంకెళ్లు వేసి తరలిస్తున్నారని వస్తోన్న ఆరోపణలపై స్పందిస్తూ.. వీటికి సంబంధించి అమెరికా వద్ద తమ ఆందోళన తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతామన్నారు.

అక్రమంగా అమెరికా వెళ్లినట్లు గుర్తించిన భారతీయులను సురక్షితంగా తీసుకువస్తామన్నారు. సైనిక విమానాల్లో తరలిస్తోన్న ప్రక్రియపై మిస్రీ స్పందిస్తూ.. తాజా బహిష్కరణ ప్రక్రియ మునుపటి విమానాలతో పోలిస్తే భిన్నంగా ఉందన్నారు. అయినప్పటికీ.. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అమెరికా ప్రభుత్వ విధానంలోనే పేర్కొన్న ఈ సందర్భంగా విషయాన్ని గుర్తుచేశారు. అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ తెలిపారు. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందన్నారు.

## రాష్ట్రంలో ద్వితీయ తృతీయశ్రేణి నగరాల్లో పారిశ్రామికవాడలు

పరిశ్రమలు, ఐటీ కంపెనీలు హైదరాబాద్ కే పరిమితము కాకుండా టైర్ 2, 3 నగరాలకు విస్తరించాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 4500 కోట్లు 2016 నుంచి ఐటి పరిశ్రమలకు ప్రభుత్వ సబ్సిడీల బకాయిలు పెండింగులో ఉన్నాయి. ఒక్కొక్కటిగా ప్రభుత్వం చెల్లిస్తూ వస్తుందని, ఏ ఉద్దేశ్యంతో పరిశ్రమలకు ప్రభుత్వం భూములు కేటాయించారో ఆ విధంగా పరిశ్రమలు సహేతుకమైన కారణం లేకుండా స్థాపించకపోతే భూముల పై టీఎస్ ఐఐసీ నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలకు కేటాయించిన భూముల అన్యాక్రాంతం పై కమిటీ నివేదిక వచ్చినాక చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పరిశ్రమలకు, ఐటీకి సంబంధించి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

రెండు అమెరికన్ బేస్డ్ కంపెనీలు.. 9 దేశాల్లో కార్యాలయాలు ఉంటే హైదరాబాద్‌లో కార్యాలయం ఏర్పాటు చేశారని, ఈ సంవత్సరం 500 మందికి, రెండేళ్ళలో 2 వేల మందికి ఉపాది కల్పిస్తామని చెప్పారన్నారు. డ్రోన్స్ కు సంబంధించిన సాఫ్ట్ వేర్ వ్యవహారాలు ఈ కంపెనీలు చూస్తాయని, కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో కంపెనీ ఏర్పాటు చేశారన్నారు. పెట్టుబడిదారులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ద్వితీయ తృతీయ శ్రేణి నగరాల్లో కూడా ఐటీ విస్తరిస్తామని, గ్రామాల్లో ఉన్న టాలెంట్ ను ఉపయోగించుకుని వారికి ఉపాధి కల్పించాలనే ఆలోచనతో ఉన్నామన్నారు.

అనంతరం సెంటిలియన్ కంపెనీ సీఈఓ వెంకట్ మాట్లాడుతూ.. కరీంనగర్ లో మేము కంపెనీ ఏర్పాటు చేసామని, ఫ్లైట్ ట్రాకింగ్ 3డిలో రిక్రియేట్ విధానాన్ని రూపొందిస్తున్నామన్నారు. కరీంనగర్, హైదరాబాద్ లలో ఆఫీసులు ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే మూడేళ్ళలో 2 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. డైరెక్టర్ రాదకిషోర్ మాట్లాడుతూ.. తెలంగాణకు ఈరెండు కంపెనీలు తలమానికమన్నారు. మాకు ప్రభుత్వ మద్దతు బాగుందని, 500 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నాం.. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కూడా చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

## అమెరికాలోనూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచం లో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## మ్యూచువల్ 'ఎవాల్యుయేషన్'

**బెంగళూరు, ఫిబ్రవరి 7(జనంసాక్షి) :** ఫ్రెషర్ల నియామకాల విషయంలో ఆ మధ్య తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇన్ఫోసిస్ ఎట్టకేలకు గతేడాది వారిని విధుల్లోకి తీసుకుంది. అయితే, ఇందులో కొంత మందికి సంస్థ తాజాగా ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. వరుస ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబర్‌లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై వేటు పడినట్లు సమాచారం. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారట. ట్రైనీలను బ్యాచ్‌ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. అయితే, దీనిపై ఇన్ఫోసిస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'ఇది చాలా అన్యాయం. మేం ఫెయిల్ అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారు. ఇప్పుడు మా భవిష్యత్తు కష్టంగా మారింది' అని ఉద్వాసనకు గురైన ఓ ట్రైనీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. 2022-23 నియామక ప్రక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది.

## కుంభమేళాలో మరో అగ్ని ప్రమాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కుంభమేళాలో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇలాంటి ఘటనలు టెన్షన్ కలిగిస్తున్నాయి. మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29వ తేదీన కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో 30కి పైగా మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 60 మంది గాయపడ్డారని సమాచారం. తాజాగా శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాల కోసం కోట్లలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో నెటిజన్స్ కోరుతున్నారు.

## ఫిర్యాదు చేయటానికి వస్తే లొంగదీసుకున్నాడు

**హైదరాబాద్ :** ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## గృహరుణ వినియోగదారులకు

# గుడ్‌న్యూస్



**ముంబై, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** గృహ రుణ వినియోగదారులకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. రెపోరేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో దాని ప్రభావం గృహరుణ దారులకు ఊరట కలిగించనుంది. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలోపెట్టకుంటూనే వృద్ధికి ఊతం ఇవ్వాలన్న ఉద్దేశంతో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీనికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపోరేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్లు పెరగడం తప్ప.. తగ్గడం చూడని హోమ్‌లోన్ కస్టమర్లకు ఇది ఊరట కల్పించే అంశమనే చెప్పాలి. ఆ మేరకు ఈఎంఐ తగ్గనుంది. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే... 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణ గ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. పై ఉదాహరణనే మళ్లీ తీసుకుంటే.. రూ.50 లక్షల రుణంపై 9 శాతం వడ్డీ రేటు కింద 20 ఏళ్లకు 57.96 లక్షలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో 8.75 శాతం వడ్డీ తగ్గినప్పుడు ఈఎంఐని స్థిరంగా కొనసాగిస్తే.. దాదాపు 10 నెలల గడువు తగ్గుతుంది. దీంతో వడ్డీ మొత్తం 53.6 లక్షలకు తగ్గుతుంది. తద్వారా రూ.4 లక్షలపైనే ఆదా అవుతుంది. కాబట్టి రుణ కాల్యవధి ఆప్షన్‌ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2025 బడ్జెట్ తర్వాత రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో 6.50 ఉన్న రెపో రేటు 6.25శాతంకి తగ్గింది. ఇది గృహ రుణ గ్రహీతలకు ఉపశమనంగా ఉంటుంది. వడ్డీ రేట్లు, ఈఎంఐలు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఫ్లోటింగ్ రేట్ లోన్ల కింద ఉన్న రుణగ్రహీతలు తక్కువ వడ్డీ రేట్ల నుండి ప్రయోజనం పొందుతారు. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ రేటు తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు పూర్తిగా ప్రసారం చేయడానికి కొంత సమయం పట్టవచ్చు, ఇది వారి పాలసీలపై ఆధారపడి ఉంటుంది.తక్కువ రుణ వ్యయాలు రియల్ ఎస్టేట్ మార్కెట్లో గృహ రుణాలకు డిమాండ్‌ను పెంచుతాయని, గృహనిర్మాణాన్ని మరింత సరసమైనదిగా మారుస్తుందని, రంగ వృద్ధిని ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. ఇది గృహ కొనుగోలుదారులు, డెవలపర్‌లకు సానుకూల పరిణామం, ఇది అమ్మకాలు పెరగడానికి, కొత్త ప్రాజెక్టు ప్రారంభాలకు దారితీస్తుంది.

## ఓటర్లలో జాబితాలో జిమ్మిక్కులు

2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా, కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల జనాభా కంటే మహారాష్ట్రలో ఎక్కువ ఓటర్లు ఎలా వచ్చారని ప్రశ్నించా రు. మహారాష్ట్రలో అకస్మాత్తుగా కొత్త ఓటర్లను సృష్టించారని ఆరోపించా రు. తాము పదేపదే ఈసీకి విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదన్నారు.

మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు తమకు ఇవ్వాలని ఈసీని కోరినట్టు రాహుల్ చెప్పారు. తద్వారా కొత్తగా చేసిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా అర్థమవుతుందన్నారు. ఎంత మందిన ఒక బూత్ నుంచి మరో బూత్‌కు ఎందుకు బదిలీ చేశారో, ఎంతమది ఓటర్లను తొలగించారనే తెలుస్తుందని చెప్పారు. ముఖ్యంగా దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన చాలా మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం, వేరే బూత్‌లకు బదిలీ చేయడం చేశారని రాహుల్ ఆరోపించారు. తాము పదేపదే దీనిపై ఈసీకి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఏదో తప్పిదం జరగడమే ఈసీ స్పందించకపోవడానికి ఏకైక కారణమని ఆరోపించారు. తాను ఎలాంటి ఆరోపణలు చేయడం లేదని, స్పష్టంగా గణాంకాలు మీడియా ముందుంచుతున్నానని అన్నారు.

## విదేశాలకు మళ్లీ మోడీ

పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మీడియా సమావేశంలో మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోడీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీవల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు. భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. "చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భద్ర, టెక్నాలజీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

## చర్చిద్దాం.. రండి!

ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్టు కార్మికశాఖ పేర్కొంది.ఇటీవల యాజమాన్యానికి ఆర్టీసీ కార్మికుల జేఏసీ గత నెల 27న సమ్మె నోటీసు ఇచ్చిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో తాజాగా స్పందించిన కార్మిక శాఖ కార్మికులతో పాటు ఆర్టీసీ యాజమాన్యాన్ని చర్చలకు పిలిచింది. 21 డిమాండ్లను యాజమాన్యం ముందుంచింది ఆర్టీసీ జేఏసీ.. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమ్మె నోటీసుల్లో కోరింది. తమ డిమాండ్లకు పరిష్కారం చూపకపోతే ఈ నెల 9వ తేదీన లేదా ఆ తరువాతి మొదటి డ్యూటీ నుంచి సమ్మె మొదలవుతుందని నోటీసుల్లో పేర్కొన్నారు. కానీ, కార్మికులు ఇచ్చిన అల్టిమేటం కంటే తర్వాతి రోజున చర్చలకు రావాలని కార్మిక శాఖ ఆహ్వానించడంతో ఇప్పుడు చర్చనీయాశంగా మారింది.

## వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీకి ఇడి షాక్

**హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు**

**విశాఖపట్నం:** వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. హయాగ్రీవ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్ట్‌నర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా ఈడీ తేల్చింది. పాట్లు అమ్మి దాదాపు రూ.150 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో గతేడాది అక్టోబరులో సోదాలు నిర్వహించింది. నకిలీ పత్రాలు సృష్టించే డిజిటల్ పరికరాలు సహా, వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. విశాఖ హయగ్రీవ భూముల్లో జరిగిన కుంభకోణాన్ని ఈడీ బట్టబయలు చేసింది. వృద్ధులు, అనాథలకు సేవ చేయడానికి కేటాయించిన భూముల్ని వైకాపా నేతలు అన్యాక్రాంతం చేసినట్టు దర్యాప్తులో తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కున్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి.. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ దర్యాప్తు చేపట్టింది.

**ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశం**

ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇప్పటిదాకా ఏడుగుర్ని సంప్రదించారని చెప్పారు. ఈ ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ జెట్ స్పీడ్‌లో రియాక్ట్ అయ్యారు. ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశించారు. అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్. దీంతో అరవింద్ కేజ్రీవాల్ సహా మరికొందరు ఆప్ నేతల ఇళ్లకు ఏసీబీ అధికారుల బృందాలు బయలుదేరాయి. బీజేపీ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందంటూ ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. దీనిపై సీరియస్ అయిన బీజేపీ.. నిజానిజాల నిగ్గు తేల్చాలంటూ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాసింది. దీనిపై స్పందించిన ఎల్జీ వెంటనే విచారణకు ఆదేశించారు. ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా యాంటీ కరప్షన్ బ్యూరోను ఆదేశించారు. కాగా, ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇదే నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బీజేపీ అధికారం కైవసం చేసుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మరి.. ఢిల్లీ పీఠం ఎవరికి దక్కుతుందో చూడాలి.

**జమ్మూలో 8మంది మిలిటెంట్ల కాల్చివేత**

బోర్డర్ యాక్షన్ టీమ్ సైన్యం మెరుపుదాడికి పాల్పడింది. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు హతమైనట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుల్లో 2-3 పాకిస్థానీ ఆర్మీ రెగ్యులర్స్ ఉన్నట్లు పేర్కొన్నాయి. మిగతా వారు ఉగ్రవాదులని, వారు అల్-బదర్ గ్రూప్నకు చెందిన వారై ఉంటారని సదరు వర్గాలు తెలిపాయి. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మంత్రం వల్లెవేసిన కొద్ది రోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కశ్మీర్ సహా అన్ని సమస్యలన్నింటినీ భారత్ సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్ర సంస్థలు తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్ లో కశ్మీర్ సంఘీభావ దినం పేరుతో సంయుక్త సదస్సు నిర్వహించినట్లు తెలిసింది. దీనికి హమాస్ కూడా హాజరైనట్లు ప్రచారం జరిగింది. దీంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.

**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని వామపక్ష పార్టీలు కోరాయి. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు దేశవ్యాపితంగా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చాయి.**

## స్థానిక ఎన్నికల తర్వాత మంత్రివర్గ విస్తరణ



వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

### మైనార్టీ నుంచి ఒకరికి మంత్రి పదవి?

**నామినేటెడ్ పోస్టుల భర్తీపైన కసరత్తు**

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో అధిష్టానం అప్రమత్తమైంది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్.. కేసీ వేణుగోపాల్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరిం చారు. కుల గణన పైన నివేదికను సమర్పించారు. కాగా, మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కార్యవర్గంతో పాటుగా నామినేటెడ్ పదవులపైన చర్చ చేసారు. సీఎం రేవంత్, భట్టి, ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌తో పాటుగా పార్టీ ఇంఛార్జ్ సైతం ఢిల్లీలోనే ఉన్నారు. సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు జరుగుతోంది. రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ముస్లిమ్ మైనారిటీ వర్గం నుంచి ఎవరు ఆమాత్యులుగా లేరు. ఈసారి మంత్రివర్గంలో మైనారిటీ వర్గం నుం చి ఒకరికి మంత్రి పదవి దక్ ఛాన్స్ కనిపిస్తోంది. అదే విధంగా ఎస్సీ ల నుంచి మాల, మరో రెడ్డితో పాటు ఒక బీసీలకు దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ వర్గాని కి డిప్యూటీ సీఎం అంశం ప్రస్తుతం తెర మీదకు వచ్చింది. వర్కింగ్ ప్రెసిడెంట్స్ నియామకంలో మైనార్టీ-ఎస్సీ-ఎస్టీ సమీకరణం పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో రేవంత్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 15 తరువాత స్థానిక సంస్థల ఎన్నికల పైన నిర్ణయం ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో, ఈ రోజు ఢిల్లీలో పార్టీ అధినాయకత్వంతో జరుగుతున్న మంత్రాంగం పార్టీ - కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

వెళ్లి విచారణ చేపట్టా రు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు.

**దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు**

నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు.

చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు.

### రాష్టానికి కేంద్రం నుంచి రావాల్సిన

## రూ.15వేల కోట్ల నిధుల కోసం కృషిచేయండి

**ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం**

**తెలంగాణ భవన్,న్యూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్, బుక్‌లెట్స్ అందజేత**



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.15వేల కోట్ల నిధులు వచ్చేలా కృషిచేయాలని పార్లమెంటు సభ్యులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్కమార్క దిశానిర్దేశం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025%-%26 బడ్జెట్ లో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కు అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.5.50లక్షల కోట్లు రావాల్సి ఉందని, అందులో తెలంగాణకు రావాల్సిన వాటా నిధులు రూ.15వేల కోట్లు ఉన్నాయని ఎంపీలకు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్లో అందుబాటులోవున్న ఎంపీలతో సమావేశం నిర్వహించారు. కేంద్ర నుంచి రావాల్సిన పెండింగ్ నిధుల వివరాలపై వారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రధానంగా కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య,పట్టణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల నుంచి రాష్ట్రానికి నిధులు రావాల్సి ఉందని ఎంపీలకు ఉప ముఖ్యమంత్రి వివరించారు. అదే విధంగా కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ పనులు,నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన బుక్‌లెట్‌లను ఎంపీలకు ఈ సందర్భంగా అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రామసహాయం రఘురామిరెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బల రాం నాయక్, సురేష్ షెట్కార్, అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్యలతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తెలంగాణభవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## వరుసగా రెండురోజులు స్కూళ్లకు సెలవులు

**హైదరాబాద్:** వరుసగా రెండు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. ఇప్పటికే విద్యార్థులకు జనవరిలో భారీగా సెలవులు వచ్చాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు సెలవులు దొరకడంతో విద్యార్థులు సందడిగా గడిపారు. అయితే వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రిపరేషన్‌తో బిజీ అయిపోయారు స్టూడెంట్స్. అయితే ఫిబ్రవరిలో మరో రెండు రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఇప్పటికే నాలుగు ఆదివారాలు రాగా మరో రెండు రోజులు కూడా సెలవు దొరకనున్నాయి. 4 ఆదివారాలతో పాటు శివరాత్రి పండుగ కూడా ఈ నెలలోనే వచ్చింది. వీటికి తోడు అదనంగా మరో రోజు కూడా సెలవు దొరకనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా స్థానాలకు నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకుగానూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఫిబ్రవరి 27న గ్రాడ్యుయేట్‌తో పాటు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దృష్ట్యా పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారని తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, స్కూల్ టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు ప్రభుత్వాలు సెలవు ప్రకటించిన విషయం విదితమే.

# లగచర్లలో మరోసారి ఉద్రిక్తత

- పోలీస్ పహారా మధ్య ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూ సర్వే
- నాలుగు బృందాలుగా ఏర్పడి భూ సర్వే చేసిన అధికారులు
- 110.32 భూమి గుర్తింపు
- రెవెన్యూ అధికారుల సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు








వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 (జనం సాక్షి) : రైతుల నెత్తిన మరోసారి పిడుగు పడింది. వారు ఊహించని విధంగా అధికారులు ఆకస్మికంగా పోలీస్ పహారా మధ్య ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూ సర్వే నిర్వహించారు. ఇప్పుడిప్పుడు చల్లబడుతున్న గ్రామాల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భూముల జోలికొస్తే ఈపులు పగులుతాయని గ్రామస్తులు హెచ్చరించారు. వివరాల్లోకి వెళ్తే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్ల గ్రామంలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నవంబర్ 11 నాడు రెవిన్యూ అధికారులపై జరిగిన దాడి అనంతరం ఇప్పుడిప్పుడే చల్లబడుతున్న మూడు గ్రామాల్లో ఒక్కసారిగా భూ సర్వే తో వాతావరణం వేడెక్కింది. దుద్యాల మండలం లగచర్ల. రోటి బండ తండా శివారులో సర్వే నంబర్ 102.117.120.121. లో రెవెన్యూ యంత్రాంగం నాలుగు బృందాలుగా ఏర్పడి భూ సర్వే నిర్వహించారు. ఈ భూ సర్వే ఇండస్ట్రియల్ కారిడార్ పార్క్ నిర్మాణం కోసం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య నాలుగు సర్వే నెంబర్లలో110.32 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. ఈ భూమిని ఇండస్ట్రియల్ కారిడార్ కోసం వినియోగించనున్నారు. లగచర్ల ప్రాంతంలో ఫార్మా కంపెనీ కోసం ముందుగా ప్రభుత్వం భూసేకరణ కార్యక్రమం చేపట్టింది. రెవిన్యూ అధికారులపై దాడి అనంతరం రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఫార్మా స్థానంలో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం కోసం మరోసారి భూసేకరణ కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా శుక్రవారం నాడు రెవిన్యూ యంత్రాంగం భారీ పోలీస్ బందోబస్తు మధ్య భూ సర్వే నిర్వహిస్తుండగా మూడు గ్రామాల రైతులు భూ సర్వేను తీవ్రంగా వ్యతిరేకిస్తూ అడ్డుకోవడానికి ప్రయత్నించారు. రైతులంతా ప్లే కార్డులు పట్టుకొని శాంతియుత వాతావరణంలో అధికారులకు వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. భూ సర్వే ను ఆపివేయాలని ఆందోళనకు దిగారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పోలీసు యంత్రాంగం భారీ భద్రత ఏర్పాట్లను చేసింది. దాదాపు 500 మంది పోలీసులను మూడు గ్రామాల్లో మొహరించారు. నాలుగు రెవిన్యూ బృందాలకు పోలీసులు రక్షణ వలయంగా నిలిచి భూ సర్వే నిర్వహించారు. దీంతో మళ్లీ మూడు గ్రామాల్లో ఉద్రిత పరిస్థితులు నెలకొన్నాయి. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు యంత్రాంగం అనేక చర్యలు చేపట్టింది. భూ సర్వే కోసం తాసిల్దార్ స్థాయి అధికారులను మాత్రమే సర్వేకు వినియోగించారు. లగచర్ల పరిసరాల గ్రామాల్లో ఉద్రిత పరిస్థితుల దృశ్య డివిజన్ స్థాయి అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల పట్టా భూముల జోలికి వెళ్లకుండా ప్రభుత్వ మిగులు భూమి సీలింగ్ భూమి గైరాన్ భూములను మాత్రమే సర్వే నిర్వహించింది. ఈ భూములను గిరిజనుల బతుకుదెరువు కోసం గత ప్రభుత్వం వారికి కేటాయించింది. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం కేటాయించిన భూములను తిరిగి తీసుకునే అవకాశం ఉన్నందున ముందుగా నిబంధనల ప్రకారం ప్రభుత్వం ప్రభుత్వ భూములను సర్వే చేసి గుర్తించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పోలేపల్లి ప్రాంతంలో ప్రభుత్వ మిగులు భూములను గుర్తించి రైతులను ఒప్పించి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు లగచర్ల రోటిబండ తండాలో భూ సర్వే అనంతరం ఇక్కడి భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ చర్యల వల్ల భూములు కోల్పోతున్నామని బతుకు భారం అవుతుందని గత మూడు నెలల క్రితం గిరిజనులు రెవిన్యూ అధికారులపై దాడి చేసిన విషయం పాఠకులకు విధితమే. ఇప్పుడు మళ్లీ భూ సర్వే జరుగుతుంది పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో ఎక్కడికి దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

# ఫిర్యాదు చేయడానికొస్తే లొంగదీసుకున్నాడు

- మాయమాటలు చెప్పి మోసం



హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

- ఆందోళన కలిగిస్తున్న వరుసగా ఫుడ్‌పాయిజన్ కేసులు
- మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు



హైదరాబాద్, ఫిబ్రవరి7 (జనంసాక్షి) : గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# మస్తాన్ సాయి డ్రగ్స్ కేసులో రంగంలోకి నార్కోటిక్స్ పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : విచ్చలవిడిగా డ్రగ్స్ వీడియోలు వైరల్‌గా మారడంతో నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో డ్రగ్స్ వాడకం వీడియోలు భారీగా లభించింది. దీంతో డ్రగ్స్ తీసుకున్న వారి వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. గతంలోనూ మస్తాన్ సాయి, లావణ్యపై డ్రగ్స్ కేసులు ఉన్నాయి. తాజాగా వీరితో పాటు పార్టీల్లో పాల్గొన్న వారి వివరాలను సేకరిస్తున్నా నార్కోటిక్స్ పోలీసులు. ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకొస్తున్నారు, ఎక్కడ పార్టీలు నిర్వహిస్తున్నారు, ఎంత మంది పాల్గొన్నారు అనే అంశాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే గుంటూరులో రాహుల్ అనే వ్యక్తిని నార్కోటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. మస్తాన్ సాయి డ్రగ్ పార్టీ వీడియోలో ఉన్న వారందరూ పరారయ్యారు. మస్తాన్ సాయి కేసులో నార్కోటిక్ పోలీసులు నిఘా పెంచారు. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యువతులను ట్రాప్ చేసి వారి నగ్న వీడియోలు చిత్రీకరించిన తర్వాత వాళ్లను బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడంటూ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయిని అరెస్ట్ చేశారు పోలీసులు. అయితే ఈ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన పార్టీలకు సంబంధించిన వీడియోలో బయటకు వచ్చాయి. అందులో చాలా మంది యువతీ యువకులు పార్టీలో డ్రగ్స్ తీసుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వ్యహారంపై రంగంలోకి దిగారు. ఇప్పటికే గుంటూరు, నెల్లూరు జిల్లాలో నార్కోటిక్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మస్తాన్ సాయి స్నేహితుడు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఉన్న ఎనిమిది మంది అమ్మాయిలు, పది మంది అబ్బాయిల వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. వారాంతంలో మస్తాన్ సాయి ఇంట్లోనే డ్రగ్స్ పార్టీలు నిర్వహించేవాడు. అయితే వీడియోలు బహిర్గతం అవడంతో అందులో ఉన్న వారు పరారీలో ఉన్నారు. వారి మొబైల్స్‌ను స్విచ్‌ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఏడు నుంచి ఎనిమిది సార్ల వరకు జరిగిన డ్రగ్స్ పార్టీల వీడియోలు బయటకు వచ్చాయి. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య

- పాస్‌పోర్ట్ సీజ్ చేయడంతో బలవన్మరణం

న్యూయార్క్, ఫిబ్రవరి7 (జనంసాక్షి) : న్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తుమ్మేటి సాయికుమార్ రెడ్డి అనే యువకుడు పై చదువుల కోసం యుఎస్ కు వెళ్లాడు. తన స్నేహితులతో కలిసి ఉంటున్న సాయికుమార్.. ఓ వైపు చదువుతూనే.. మరోవైపు న్యూయార్క్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు.అయితే, ట్రంప్ రెండోసారి అధికారంలోకి రావడంతో.. చదువుల కోసం వచ్చి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న విదేశి విద్యార్థులను వెనక్కి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల ఫెడరల్ అధికారుల తనిఖీల్లో భాగంగా సాయి కుమార్ రెడ్డి పాస్‌పోర్ట్‌ను సీజ్ చేశారు. దీంతో ఆందోళనకు గురైన అతను పనిచేస్తున్న కార్యాలయంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, సాయికుమార్ ఆత్మహత్య గురించి కుటుంబ సభ్యులకు సమాచారం అందలేదని అతని స్నేహితులు చెబుతున్నారు. సాయికుమార్ ఫోన్‌లాక్ చేసి ఉండటంతో..అతని తల్లిదండ్రులకు ఎలా సమాచారం ఇవ్వాలో తెలియక స్నేహితులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆత్మహత్య విషయాన్ని అమెరికా నుంచి తెలుగు మీడియాకు స్నేహితులు సమాచారం అందించినట్లు తెలుస్తోంది.

# సిసిఎస్ పోలీసులకు చిక్కిన గుట్కా వాహనం

- మహదేవపూర్ పోలీస్ స్టేషన్ కు తరలింపు.



మహదేవపూర్ ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : సి సి ఎస్ పోలీస్ టీంకు చిక్కిన గుట్కా వాహనాని మహదేవపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిసిఎస్ స్పెషల్ పోలీస్ టీం జె శంకర్ తెలిపిన సమాచారం మేరకు పైఅధికారుల ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో కలి మహదేవపూర్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపములోని ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అదేక్రమంలో కాటారం వైపు నుండి మహదేవపూర్ వైపు గూడ్స్ వాహనం అనుమానాస్పదంగా వస్తుండగా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో డ్రైవర్ తో పాటు ఇంకొక వ్యక్తివాహనములో ఉన్నారని. ఇద్దరిని సమాచారం అడగగా పాల్తిని సంచులు ఉన్నవి వాటిని విప్పి చూడగా అందులో గుట్కా అంబర్ ప్యాకెట్లు కలవు వెంటనే ఇద్దరు పంచులను పిలిపించి వారి సమక్షంలో ముందుగా డ్రైవర్ను విచారించగా తన పేరు వేల్పుల సంతోష్ తండ్రి వాసుదేవ్ వయస్సు 29 కులము యాదవ్ గ్రామము కళ్యాణ నగర్ గోదావరిఖని నివాసుడనని ఇంకొక వ్యక్తి షేక్ పర్వేజ్ తండ్రి హమీద్ వయస్సు 26. కులము ముస్లిం ఆర్వో గోదావరిఖనివాసుడనని తెలిపి వీటితో మేము అధిక డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మా గోదావరిఖనికి చెందిన చిదిరాళ్ల నాగరాజు తండ్రి తిరుపతి కులం వైశ్య అను అతని వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అవసరము ఉన్నవారికి ఎక్కువ రేట్లకు అమ్ముతామని ఇదే క్రమంలో ఈ రోజు కూడా నాగరాజు వద్ద ఉన్న అంబార్ గుట్కా ప్యాకెట్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి అవసరం ఉన్నవారికి ఎక్కువ రేట్లకి అమ్ముదామని ఈ వాహనంలో రహస్యంగా పెట్టుకుని మాదాపూర్ చుట్టుపక్కల కిరాణం షాపుల వారికి అమ్మదామని వస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు అని తెలిపి మేము కొనుగోలు చేసిన అంబార్ గుట్కా ప్యాకెట్లు ఈ సంచుల్లో ఉన్నవి అని తెలిపినారు. అంబర్ ప్యాకెట్లు 35 సంచులు ఒక్కొక్క సంచిలో 100 ప్యాకెట్లు మొత్తము 3500 ప్యాకెట్లు ఫ్యాన్ మసాలా ప్యాకెట్లు 2600, టొబాకో బ్యాగ్స్ 13 ఒక్కొక్క సంచులు 200 చొప్పున ప్యాకెట్స్ ఇది విలువ రూపాయిలు మొత్తము 7 లక్షల 92వేల 600 ఉంటుందని ఎలాంటి రసీదు అనుమతి పత్రాలు లేకుండా ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు అని తెలిసి అక్రమ దందా చేస్తున్నారని ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను అమ్ముతున్న సదరు వ్యక్తులపై తగు చర్యలు నిమిత్తం నిందితునితో పాటు స్వాధీన పరచుకున్న సొత్తును మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో స్వాధీన పరిచినట్లు మహదేపూర్ ఎస్సై తెలిపారు.

# ప్రజావాణిలో 4,901 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 4,901 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 157, విద్యుత్ శాఖకు సంబంధించి 105, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 30, ఇందిరమ్మ ఇండ్ల కోసం 2,865 దరఖాస్తులు వచ్చాయి, పౌర సరఫరాల శాఖ కు సంబంధించి 1640 (రేషన్ కార్డులు) దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 109 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్.జీ. చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7(జనంసాక్షి) : గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతుల ఎలాంటి అపోహలు చెందవద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి గ్రీన్ ఫిల్డ్ ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై గీసుగొండ మండలం ఉకల్, మచ్చాపూర్, గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రియాజుద్దీన్, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, టీం లీడర్ సంపత్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# షాపు కూల్చివేతపై మహిళ ఆందోళన



- పెట్రోల్ బాటిల్‌తో రోడ్డుపై బైఠాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : కల్యాణపురి వద్ద గత 20 ఏళు ్లగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్‌ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్‌ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

**DOCUMENT MISSING**

షేక్ జానీమియా తండ్రి మహబూబ్ అలీ సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, కొండాపురం గ్రామ నివాసుడను. ఎమ్.ఆర్.వో ఆఫీసులో సర్టిఫికేట్ నిమిత్తం ది:10.12.2024న కొండాపురం నుండి చిలుకూరుకు బైక్‌పై వస్తూ ఉండగా హీరో గ్లామర్ **TS29C2524** నెం.కు చెందిన ఒరిజినల్ ఆర్‌సి కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్ పోయినవి. కావున ఎవరికైనా దొరికితే ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేయగలరని మనవి. ఫోన్ నెం: **9849343806**

# కరువును తరమడం ఎలా..?

కరువులు దేశాభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. అడవుల నిర్మూలన, కరువు, వాతావరణం ప్రతికూలతలు, మానవుని చర్యల వలన సారవంతమైన భూమి బంజరుభూమి అంటే ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా ఏడారులుగా తయారవుతున్నాయి. ఏదైనా ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవక పండవలసిన పంటలు పండకపోతే దానిని కరువు అంటారు. ఏ ప్రాంతంలోనైనా సగటు వార్షిక వర్షపాతం 25 శాతం కంటే తక్కువగా ఉంటే ఆ ప్రాంతంలో కరువు స్థితిలో ఉన్నట్లుగా భారత వాతావరణ శాఖ చెపుతుంది. సగటున భారతదేశం 118 సెం.మీ వార్షిక వర్షపాతాన్ని పొందుతుంది. సగటు స్థాయి కంటే 25 నుండి 50% మధ్య వర్షపాతం ఉంటే మితమైన కరువు, సగటు కంటే 50% ఎక్కువ వర్షపాతం తగ్గినప్పుడు తీవ్రమైన కరువు ఏర్పడుతుంది. చాలా కాలం పాటు తగినంత వర్షపాతం లేనప్పుడు వాతావరణ కరువు, నేలలో తేమ, వర్షపాతం లేనప్పుడు వ్యవసాయ కరువు, సరస్సులు, జలాశ యాలు, వివిధ రిజర్వాయర్‌లు లేదా నిల్వలలో ఉండవలసిన నీటి మట్టం కంటే దిగువకు పడిపోయినప్పుడు,నీటి కొరత వల్ల జలకరువు, తగినంత నీటి సరఫరా లేని కారణంగా సహజ పర్యావరణ వ్యవస్థ ఉత్పాదకత తక్కువగా ఉన్నట్లయితే పర్యావరణ కరువులు ఏర్పడతాయి. స్వాతంత్ర్యం తరువాత మనదేశం 1965 - 67, 1972 - 73, 1979 - 80, 1985 - 88 సంవత్సరాలలో పెద్ద కరువులను ఎదుర్కొంది. . ఎడారికరణ కరువు రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి.

**కారణాలు** : మనదేశంలో అల్పపీడనాలు లేకపోవడం, బలహీన రుతుపవనాలు, సగటు కంటే తక్కువ వర్షపాతం, ముందస్తు రుతుపవనాల ఉపసంహరణ లేదా ఆలస్యంగా రుతుపవనాల ప్రారంభం, రుతుపవనాలలో సుదీర్ఘ విరామాలు లాంటి వాతావరణ కారణాలు కరువుకు కారణమవుతున్నాయి. వాతావరణంలో వచ్చిన ఆకస్మిక మార్పులు, పశు వులకు ఇతర జంతువులకు మేత కొరకు ఎక్కువ పచ్చికను వినియోగించడం, అటవీ నిర్మూలన, సహజ వృక్ష సంపదను దుర్వినియోగపరచడం, ఒకే పంటను దీర్ఘకాలికంగా పడించడం వంటివి ఎడారికరణ, కరువులుకు కారకాలుగా ఉంటుంటున్నాయి. ఐక్యరాజ్యసమితి సమాచారం మేరకు ప్రపంచ వ్యాప్తంగా 2000 సంవత్సరం నుండి కరువులు 29 శాతం పెరిగాయి. 230 కోట్ల మందికి త్రాగడానికి మంచి నీరు లేదు. ఇవే పరిస్థితులు కొనసాగితే 2040 సం. నాటికి 25 శాతం పిల్లలు నీటి కొరతను ఎదుర్కొంటారు. 2050 సం. నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం కరువుకు లోనవుతారు. ఇక మన దేశ విషయానికొస్తే వ్యవసాయం ఎక్కువగా రుతుపవనాల వర్షపాతంపై ఆధారపడి ఉంటుంది.



వ్యవసాయ యోగ్యమైన భూమిలో దాదాపు మూడింట రెండు వంతులు వర్షాధారం పైనే ఆధారపడి ఉంది. మొత్తం భౌగోలిక ప్రాంతం 32.872 కోట్ల హెక్టార్లలో 29.7 శాతం అంటే సుమారు 9.785 కోట్ల హెక్టార్లవిస్తీర్ణం భూక్షీణతకు గురైంది. మొత్తం విస్తీర్ణంలో 16 శాతం, జనాభాలో 12 శాతం మంది కరువు బారిన పడుతున్నారు. మొత్తం సగటు కరువు పీడిత ప్రాంతం 10 లక్షల చదరపు కి.మీ లేదా దేశంలోని మొత్తం భూభాగంలో మూడింట ఒక వంతుగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. నీతి అయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 1.2 కోట్ల హెక్టార్ల విస్తీర్ణం కరువు ఎడారి కారణంగా నష్టపోతున్నాయి. ఇక్కడ 2 కోట్ల టన్నుల ధాన్యం పండించవచ్చు. రాజస్థాన్ లో 2.123 కోట్ల హెక్టార్ల ఎడారి భూమి ఉండగా మహారాష్ట్ర, గుజరాత్ లో వరుసగా 1.43 కోట్ల హెక్టార్లు, 10.2 లక్షల హెక్టార్ల క్షీణించిన భూమి ఉంది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90 శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయ రంగం కుదేలైపోతోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకుగాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార?ండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. మిజోరంలో లంగ్లే ప్రాంతంలో అధికంగా నేల పెళు సుబారుతుంది. 2003 నుండి 2011 మధ్యలో అత్యధికంగా18 లక్షల హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్‌లో 14.35 శాతం, తెలంగాణలో 31.40 శాతం భూములు నిరుపయోగంగా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది.

**పరిష్కారాలు** : నదులను అనుసంధానం చేయాలి. మరిన్ని రిజర్వాయర్లు, ఆనకట్టల నిర్మాణానికి రూపకల్పన జరగాలి. కరువు నిరోధక పంటలను ప్రోత్సహించాలి. అడవులను కాపాడుకోవాలి. వృక్షాలను పెంచడం, పచ్చదనం పెంపు చేయాలి. వర్షపు నీటి సంరక్షణ భాగంగా వర్షంనీరు నదులు సముద్రాలలో కలసిపోకుండా చెక్ డ్యామ్ లను నిర్మించాలి. నేల స్థిరీకరణ కోసం షెల్టర్ బెల్టలను , ఉడ్లాట్లను ఉపయోగించాలి. వుడ్‌లాట్ అనేది చెట్ల యొక్క చిన్న ప్రాంతం. వుడ్‌లాట్‌లు నేల కోతను నిరోధించడంలో స్థానిక వాతావరణాన్ని మెరుగు పరచడంలోను, గాలిని శుద్ధి చేయడంలో కూడా సహాయపడతాయి. భూసార పరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతో పాటుగా వ్యవసాయ భూములలో గృహాలు, పెద్ద పెద్ద భవనాలు నిర్మాణాలు చేయకూడదు. పరిమితికి మించి వ్యవసాయ బోర్లు త్రవ్వగూడదు. అలాగే గృహాలలో మంచి నీటి బోర్లను అవసరానికి మాత్రమే వేయాలి. మన దేశంలో ఇప్పటికే కమాండ్ ఏరియా డెవలెప్మెంట్, ఇంటిగ్రేటెడ్ వాటర్ షెడ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం , జాతీయ కార్యాచరణ కార్యక్రమం లాంటివి అమలులో ఉన్నాయి.



**జనక మోహన రావు దుంగ**
**8247045230**

## మిణుగురులు

భారీ వర్షాలు
హరితాల ఎడారి
నేడు సహార

పూల పండుగ

కొనబోతే కొరివి
బంగారు పూలు

మతాల పోరు
ప్రపంచ యుద్ధనాంది
బుద్ధం శరణం

దొంగ ఏడుపు

హుళిక్కి వ్యవహారం
కన్నీటి కత్తి

కర్రలు పట్టు
తలలు పగలాలి
దేవర గట్టు

**రేడియమ్**
**9291527757**

# ఢిల్లీ ఫలితాలపై ఉత్కంఠత

*కొద్ది గంటల్లో రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పైన సర్వత్రా ఉకంఠత కొనసాగుతున్నది.స్పెక్యులేషన్స్ అన్నీ కరెక్ట్ కాదు కావడం లేదు, అని రుజువు అయినా ఇంకా అవే... యధాతథం అనే పరిస్థితి ఉన్నది. సర్వే లు అన్నీ అడ్డిమార్ గుడ్డి దెబ్బలు అనేది తేలిపోయింది. అయినా ఆ అబ్రక దబ్రకాలు,జాతక రత్నం మిడతం బొట్లు లాంటి ఊహ జనిత వ్యక్తులు చేసే సర్వే ల రిపోర్ట్‌లను భారీ ఎత్తున ప్రచారం లో పోలింగ్ కు ముందు ఆతర్వాత పెట్టి ఓటర్లను ప్రభావితం చేసే పనులు చూస్తున్నాము.ఢిల్లీ అసెంబ్లీ పీఠం ఎవరిదో!ఎవరు చెప్పగలరు! ఎలా చెప్పగలరు?*




మరికొద్ది గంటల్లో క్లారిటీ రానున్నది. ఢిల్లీ పీఠం కు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ ఏ మేరకు నిజం అయ్యాయి, అనేది దూద్ కా దూద్, పానీకా, పానిక పానీ కానుంది. ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్ కు సంబందించిన ఫలితాలు మరో కొద్ది గంటల్లో అంటే ఈ నెల 8 న రానున్నాయి.పోలింగ్ ఢిల్లీ లో 60.44 శాతం జరిగింది.ఎగ్జిట్ పోల్స్ బీజేపీ కి అనుకూలంగా పరిస్థితిని చూపాయి..ఎగ్జిట్ పోల్స్ ఆమ్ ఆద్మీ పార్టీ 15,20 సీట్ల వద్ద ఆగిపోతుంది, బీజేపీ 40 దాటుతుంది. కాంగ్రెస్ కు రెండు, ఎంఐఎం కు ఒకటి సీట్లు రావచ్చు అంటున్నాయి. నిజానికి గ్రౌండ్ మీద పరిస్థితి చూస్తే కాంగ్రెస్ తన ఓటు బ్యాంక్ ను పెంచుకుని 10 సీట్లు దాటే పరిస్థితి ఉంది.4 నుంచి 8 శాతం కాంగ్రెస్ ఓటు శాతం ఉండే పరిస్థితి ఉంది.కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ లు ఈ సారి చాలా హార్డ్ వర్క్ చేశారు. దాని ఫలితం కనిపించబోతున్నది అని సీనియర్ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.కాంగ్రెస్ కు వచ్చే సీట్లు, చీల్చే ఓట్ల మీద ఆమ్ ఆద్మీ పార్టీ విజయం ఆధారపడి ఉంటుంది అనే వారు ఉన్నారు.27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ లో బీజేపీ పవర్ లోకి రాబోతుంది అనే నమ్మకం తో పీఎం నరేంద్ర మోడీ సహా పార్టీ నేతలు ఉన్నారు.బీజేపీ కోసం ఎన్నికలు ఎక్కడ ఉన్న జైలు లో రేప్, మర్డర్ కేసులలో జీవిత ఖైదు అనుభవిస్తున్న గుర్మిత్ అలియాస్ రామ్ రహీంను పేరోల్ లేదా పర్లో మీద విడుదల చేయిస్తారు. ఈ సారి కూడా ఇతను ఇటీవలే పేరోల్ మీద బయటకు వచ్చి బీజేపీ కోసం పనిచేసాడు అంటారు. ఇలా వివిధ రాష్ట్రాల సీఎం లు, నేతలు వచ్చి బీజేపీ కోసం పని చేసారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బీజేపీ కోసం ఢిల్లీకి వచ్చి ప్రచారం చేసారు.వీరి ప్రభావం సంగతి పక్కన బెడితే పీఎం నరేంద్ర మోడీ ప్రచారమే ఈ సారి కీలకం అయ్యింది. యూఎస్ నుంచి మనవాళ్ళను, అక్రమంగా ఉంటున్నారని ఇండియా కు అమెరికా సైనిక విమానంలో 205 మందిని చేతులకు, కాళ్లకు, నడుముకు గొలుసు లు, హ్యాండ్ కప్స్ వేసి తెచ్చి మన నేల మీద అమ్రత్సర్ లో వదిలి వెళ్లారు. అమెరికా సైనిక విమానం మన దేశం లోకి రావడం ఏమిటి? మనవాళ్ళకి ఈ అవమానం ఏమిటో అర్ధం కాలేదు! అదే రోజు మన పీఎం మోడీ కుంభ మేళా కు వెళ్లారు. ఢిల్లీలో ఎన్నికల పోలింగ్ జరిగింది. గతం లో యుద్ధ కాలం లో ఉక్రైన్ నుంచి మన విద్యార్థులు విమానం లో వచ్చినపుడు వాళ్ళతో మన మంత్రులు, పీఎం ఇంటారాక్ట్ అయ్యారు. అమెరికా నుంచి వచ్చిన వారిని పలుకరించలేదు. ఇందులో 33 మంది దాకా గుజరాత్ కు చెందిన వారు ఉన్నారు. ఎంతో అవమాన కరంగా దేశం చేరిన,ఉద్యోగాలు సహా దాదాపు సర్వస్వం కోల్పోయిన, అప్పుల పాలు,అవమానాలకు గురి అయిన వారి ఇండియన్స్ కు కొంతలో కొంత అయిన ఆత్మ స్థైర్యం కల్పించే భాద్యత భారత ప్రభుత్వం కు లేదా? రాజకీయ పార్టీ ల నేతలకు లేదా? ఎప్పుడు కూడా ఎన్నికల యావే నా! అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దెబ్బకు తట్టుకోలేక పోవడం, ప్రశ్నించక పోవడం ఏమిటి? ఢిల్లీ ఫలితాలు ఎలా ఉన్నా.. ఎన్నికలు జరిగిన తీరు ఎప్పటికి గుర్తుండి పోయే పరిస్థితి ఉంటుంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా, మన దేశంలో, అటు ఢిల్లీలో వచ్చే మార్పులు ఏమీ ఉండవు.అయితే దళితుల, మైనారిటీ ల ఓట్లు కాంగ్రెస్ కో, లేక ఆమ్ ఆద్మీ పార్టీ కో వన్ సైడ్ పడితే ఆయా పార్టీ లకు లాభం చేకూరే పరిస్థితి ఉన్నది అంటున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ కి 27 నుంచి 30 స్థానాలు వచ్చి కాంగ్రెస్ కు 10 లోపు వచ్చినా మార్పు వచ్చినట్లు ఉంటుంది. ఇండియా కూటమి ఐక్యత, బలం చాటే అవకాశం ఉంటుంది. మరో కొద్ది గంటల్లో విషయం తేలిపోనుంది. చాలా మందికి ఈ భారీ ఉచితాల, గ్యారంటీల, హామీల ఎన్నికలు గుర్తుండి పోతాయి! మన దేశంలో రాజకీయాలు ఎలా దిగజారి పోయాయో చాలా స్పష్టంగా ఢిల్లీ ఎన్నికలను చూసిన వారికి అర్థం అయిపోతుంది. మనుషుల, రాజకీయ పార్టీ ల విలువలు ఎలా దిగజారి పోయాయో ఒక అద్దం లా ఢిల్లీ ఫలితాలు కూడ కనిపించబోతున్నాయి!ఈ ఎన్నికల ఫలితాలు ఎవరిని జాగృతం చేస్తాయో! చూద్దాం.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు**
**9951865223**

# సంపద అశాశ్వతం.. జ్ఞానం శాశ్వతం



ప్రతి బిడ్డ పుట్టినప్పుడు విశ్వ మానవుడే. మనమే జాతి, మతం, ప్రాంతం, కులం, తక్కువ, ఎక్కువ లాంటి సంకుచిత పరిధుల్లోకి కుదించి చిన్నవాడిని చేస్తాం. మంచి విద్య వారిని మళ్లీ విశ్వమానవుల్ని చేస్తుంది. భారతదేశ వ్యాప్తంగా సుమారు 26 కోట్లకు పైగా పాఠశాల విద్యార్థులు ఉన్నారు. వారిలో 60 శాతం సర్కారీ బడుల్లోనే చదువుకుంటున్నారు. వారికి నాణ్యమైన విద్య అందకపోతే మన దేశ భవిష్యత్తు ఏం కావాలి?. ఈ ఆలోచన పాలకుల్లో ఉన్నట్లైతే సర్కారీ విద్యను గాడిన పెట్టవచ్చు. దానికి కావల్సిందల్లా ప్రభుత్వాలు ప్రతి ఆర్థిక సంవత్సరంలో విద్యారంగం మీద సరైన శ్రద్ధ వహించడం, నిధులు వెచ్చించడంతో నిపుణత, సృజనాత్మకత, ఉత్పాదకతల్లో సాటిలేని మేటి మానవ వనరులు సిద్ధమవుతాయి. వాటి ద్వారా దేశ ఆర్థిక పురోగమనం వేగవంతమౌతుంది. ప్రగతిశీల ఫలాల పంపిణీ సమంగా జరిగి జనజీవన ప్రమాణాల మెరుగుదల సాధ్యపడుతుంది. కానీ ఇందుకు భిన్నంగా మన దేశంలో చదువులు భావితరాల సహజ నైపుణ్యాన్ని హరిస్తున్నాయి. సంవత్సరం తిరిగే సరికే విద్యార్థులు పైతరగతులకు వెళ్తున్నప్పటికీ, అత్యధిక అభ్యసన సామర్థ్యాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా అఘోరిస్తున్నాయి. పునాది డొల్లైతే ఎంత పెద్ద భవనమైనా పేక మేడలా కూలిపోతుంది. ప్రాథమిక విద్యలో పిల్లలు వెనుకబడితే వారి ఎదుగుదలకు అదే ప్రధాన అవరోధమవుతుంది. మరోవైపు తల్లిదండ్రులు, సమాజం పిల్లల చదువుల పేరిట వారిని ప్రైవేట్, కార్పొరేట్ పంజరాల్లోకి నెట్టేస్తున్నారు. పిల్లలు ప్రయోజకులు కావాలని, జీవితాలు వెలిగి పోవాలని తల్లిదండ్రులు కోరుకోవడం సహజమే. కానీ ఆ యావలో ప్రాధాన్యాలు మర్చిపోతున్నారు. మార్కులు, ర్యాంకులు, కెరీర్ అంటూ పిల్లలను ఒత్తిడికి గురి చేస్తున్నారు. తాము సాధించలేని లక్ష్యాలన్నింటిని వారిపై రుద్దేస్తున్నారు. పిల్లలందరి శక్తి సామర్థ్యాలు ఒకేలా ఉండవు. ముఖ్యమైన ఈ విషయాన్ని మరిచిపోయి ఇతరులతో పోలుస్తూ, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తున్నారు. పిల్లలు ఆడుతూ పాడుతూ చదువుకోవాలి. స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎదగాలి. చదువునైనా, కళనైనా, ఆటనైనా వారి ఇష్టాఇష్టాలను బట్టి నేర్పించాలి. తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే!. పిల్లల్ని పెంచే అవకాశం ఎవరికైనా ఒక్కసారే వస్తుంది. అక్కడ పొరపాటు జరిగితే సరిదిద్దుకునే ఛాన్స్ ఉండదు. అందుకని ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నేటి సమాజం, తల్లిదండ్రులపై ఎంతో ఉంది. ఇక్కడ అజ్ఞానాన్ని పారద్రోలి ప్రగతిశీల ఆలోచనలకు పాదుగొల్పడం, నవ తరానికి నవీన నైపుణ్యాలను అలవర్చడం చదువు లక్ష్యం. అంతేకాదు జీవితం పట్ల ఆశావహ దృక్పథాన్ని, జీవన గమనాన్ని నిర్దేశించుకునే తెలివిని, దానిని చేరుకునే దృఢ చిత్తాన్ని భావి తరానికి అందించడం విద్య పరమార్థం. కానీ దేశీయంగా జరుగుతున్నది ఏమిటి? మూస పాఠాలు, బండ బోధనా పద్ధతులకు తోడు ర్యాంకుల ఉన్మాద రేసులో విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారు. పిల్లల సహజ ప్రతిభను గాలికొదిలి, మార్కులు, గ్రేడుల రేసులో ఒత్తిడికి గురి చేయడం వల్ల నిస్సహాయ స్థితికి లోనై మరణాలకు పాల్పడుతున్నారు. ఇలా జాతీయ నేర గణాంక సంస్థల లెక్కల ప్రకారం 2013లో దేశవ్యాప్తంగా ఆరున్నర వేల మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పదేళ్ల వ్యవధిలో అటువంటి అభాగ్యుల సంఖ్య అంతకంతకు రెట్టింపు కావడం మన విద్యా వ్యవస్థ వైఫల్యాన్ని కళ్ళకు కడుతుంది. వాస్తవంగా మానవ వికాస పరిణామ క్రమంలో మనిషి ఆలోచనా విధానం అనేక మార్పులు చెందుతూ వచ్చింది. ఆదిలో ఆకలి తీరితే చాలనుకున్నాడు. తర్వాత ఉండడానికి గూడు, ఒంటిమీద బట్టను కోరుకున్నాడు. ఆ కోరికల చిట్టా నెమ్మదిగా ఆస్తులు కూడపెట్టడం వరకు చేరింది. చివరికి జీవితమంటే ధనం సంపాదించడం కోసం అన్నట్లయింది. ఏ జ్ఞానంతో అయితే మానవ జీవితం వికాస పరిణామం చెందిందో ఆ జ్ఞానం మరుగున పడిపోయింది. జ్ఞానమే అసలు సంపదనే వాస్తవ ఉనికిని కోల్పోయింది. పౌరులందరూ నాణ్యమైన జీవితాలు గడపగలడమే దేశ ప్రగతికి నిజమైన కొలమానం. ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా, గౌరవప్రదంగా జీవించాలంటే.. తలసరి ఆదాయాల్లో అసమానతలు సమసి పోవాలన్నది నిర్వివాదాంశం.

అలాంటి వాస్తవిక సమ్మిళిత, సుస్థిరాభివృద్ధికి భరత జాతి ఎప్పుడు నోచుకుంటుంది? విద్యారంగం మీద ప్రభుత్వాలు సరైన బడ్జెట్ కేటాయించి, శ్రద్ధ వహిస్తూ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నాణ్యమైన ఉచిత విద్యను అందించినప్పుడే అది సాధ్యపడుతుంది. మన దేశంలో 75 ఏళ్ల ప్రజా పాలనలో విద్యపై చేసే ఖర్చు నానాటికి తెగ్గోసుకుపోతుంది. అంతే కాదు నాణ్యమైన ఉచిత విద్యను పొందడం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు. విద్యను అంగడి సరుకుగా చేశాక విలువలు, జ్ఞాన సంపద అర్థమే మారిపోతోంది. సర్కారీ విద్యపై పాలకుల మాటలు నీటి పై రాతలుగా మారుతున్నాయి. ఈ తీరు మారాలి. ఈ దేశం బాగుపడాలంటే విద్యాలయాలు వ్యాపార కేంద్రాలుగా మారకుండా విజ్ఞాన కేంద్రాలుగా బాసిల్లాలి. అప్పుడే విలువ ఆధారిత బోధన సాధ్యమవుతుంది. ఇలా విలువ ఆధారిత విద్యతోనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది. ఈ రోజుల్లో మంచి వ్యక్తుల అవసరం ఎంతో ఉంది. మంచి వ్యక్తులను నిర్మించే కర్మాగారాలైన విద్యాలయాల వల్లనే సాధ్యం. "ప్రపంచాన్ని మార్చగల గొప్ప ఆయుధం విద్య ఒక్కటే." విద్యను నిర్లక్ష్యం చేస్తే, దేశం నిర్లక్ష్యానికి గురవుతుంది. విద్య.. జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందిస్తుంది. నాణ్యమైన జీవితాన్ని గడపడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది.



**మేకిరి దామోదర్**
**సోషల్ అనలిస్ట్, జిల్లా వరంగల్**
**ఫోన్: 9573666650.**

# ఒక్కొక్కటి వరుసబెట్టి.. చక చకా..

ఒక్కొక్కటి వరుసబెట్టి పెండింగ్‌లో సమస్యల పరిష్కారంకు సింగరేణి సీఎండీ బలరాం శ్రీకారం చుట్టారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కు సంబంధించి అర్హత వయసును 35 సంవత్సరాల నుంచి 40 కి పెంచారు. దీనివల్ల వందల మందికి ప్రయోజనం కలుగుతున్నది. ఈ సమస్య చాలా ఏండ్లుగా పెండింగ్ లో ఉన్నది. పది లక్షల నుంచి 20 లక్షలకు పెరిగిన గ్రాట్యూటీ బకాయిలు, 11 వేతన ఒప్పందం ద్వారా పెరిగిన సవరణ పెన్షన్ తో పాటు బకాయిల చెల్లింపు, మారుపేర్ల మార్పు లాంటి తీవ్రమైన సమస్య పరిష్కారం కోసం యాజమాన్యం కసరత్తు మొదలు పెట్టింది. కార్మికుల న్యాయమైన వ్యక్తిగత సమస్యల మీద కూడ ఎప్పటికి కప్పుడు పరిష్కారం వెతకడం ప్రారంభించారు. ఎక్కడ కూడ అర్జీలు పెండింగ్ లేకుండా ఆయా డిపార్ట్మెంట్ లను అలర్ట్ చేశారు. సంక్షేమం, అభివృద్ధి కి సంబంధించి, వైద్యం, విద్య మీద ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకుంటున్నారు. కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు సంబంధించి వైద్య సౌకర్యం విషయంలో ఎక్కడ కూడ అప్రూవల్స్ లో డిలే లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.



### వైద్య సౌకర్యం మీద స్పెషల్ డ్రైవ్

ఇందుకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టారు. స్వయంగా సింగరేణి సీఎండీ బలరాం రాత్రి, పగలు గనుల్లో, డిపార్ట్మెంట్ లలో, ఆసుపత్రులకు వెళ్లి, ఆకస్మిక పర్యటనలు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అడిగి తెలుసు కుంటున్నారు.సమయ పాలన ఉద్యోగులందరికీ అవసరంగా అమలు చేస్తున్నారు. సింగరేణి లో కొంత 'దేర్ హై' మగర్ అందేర్ నహీ ' అనేవిధంగా సమస్యల ను పరిష్కరిస్తున్నారు.ఇదంతా సరే!ఇందుకోసం సంస్థ ఎప్పుడు కూడ పచ్చగా ఉండాలి!క్యాష్ రిచ్ గా ఉండాలి! అందుకోసం సింగరేణి సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి ఎన్.బలరాం ఎంతో చిత్తశుద్ధి, నిజాయితీ తో శ్రమిస్తున్నారు. ఆయన ప్రతీ రోజు చేస్తున్న దాదాపు 16 నుంచి 18 గంటల శ్రమ ఫలించాలంటే, ఆ ఫలాలు అందరికి అందాలంటే, సింగరేణికి బొగ్గు ఉత్పత్తి, లక్ష్యం, గనుల విస్తరణ జరగాలి

**కొత్త గనులు రానిపక్షంలో,పాత గనుల మూత వల్ల 10 వేలకు పైగా కార్మికులు సర్ప్లస్ అయ్యో ప్రమాదం ఉంటుంది.ఈ ప్రమాదంను గుర్తించాలి. సింగరేణి 'అటానమస్' భారతదేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వ రంగ సంస్థ. సింగరేణి విస్తరణ ఒడిశాలోని నైని వరకు జరుగున్నప్పటికీ, ఇటు రాష్ట్రం లోను కొత్త బొగ్గు బ్లాకులు ఉద్యోగాల కోసం,ఉన్న ఉద్యోగుల ఉద్యోగాల పరిరక్షణ కోసం అవసరం! అనివార్యం! సంస్థను బతికిద్దాం. బతుకు దాం...**

### లక్ష్య సాధనపై కసరత్తు

సింగరేణి ప్రదానంగా బొగ్గు ఉత్పత్తి కేంద్రీకృతంగా నడిచే సంస్థ. బొగ్గు రాకుంటే సంక్షేమం, ఉద్యోగాలు, అభివృద్ధి, ఏది కూడ జరుగదు. కేంద్రం 49 శాతం, రాష్ట్రం 51 శాతం వాటా ఉన్నా, పాతిక ఏండ్ల నుంచి సింగరేణి మీద పైసా పెట్టుబడి పెట్టింది లేదు, బడ్జెట్ కేటాయింపు లేదు. సింగరేణి స్వంతంగా పెట్టుకునే కేటాయింపులను బడ్జెట్ లో తాము ఏదో ఇచ్చినట్లు చూయిస్తారు. కొందరు ఇది కేంద్రం ఇస్తున్నది అనుకుంటారు.పన్నులు, డివిడెంట్ ల రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు ఇద్దరికీ కలిపి ప్రతీ ఏడు సింగరేణి 7 వేల కోట్ల రూపాయల వరకు చెల్లిస్తుంది. ఇవన్నీ చాలా అడ్వాన్స్ గానే ప్రభుత్వం లు పిండుకుంటాయి. పైగా రాజకీయ ఆజమాయిషీ ఒక వైపు ఉంటుంది. సొంతంగా ఏ ప్రాజెక్ట్ తెచ్చినా సింగరేణి నిధులుసమకూర్చుకోవాల్సిందే. అందుకోసం కోసం ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం అనివార్యం. ఈ ఏడాది గత ఏడాది కన్నా లక్ష్యం సాధించడంలో సింగరేణి ముందుంది.

### కోల్ ఇండియాతో పోటీ పడుతూ..

కోల్ ఇండియాతో పోటీ పడుతున్నది.రానున్న ఆర్థిక సంవత్సరాలలో వంద మిలియన్ ల లక్ష్యలను దాటడానికి కృషి చేయడం జరుగుతుంది. సంస్థ బకాయిలను కూడ రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేయాలి. సీఎండీ ఎన్.బలరాం నాయకత్వం సింగరేణి కి రానున్న సంవత్సరాలలోనూ అవసరం! సంస్థ పురోగతి కి కొత్త గనులు రావాలి! తీసుకోవాలి! కేంద్రం కేటాయించాలి!మన సింగరేణి ప్రాంతం ఎంపీ లు, ఎమ్మెల్యే లు అందుకు చిత్తశుద్ధి తో కృషి చేయాలి!ఏదో వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా నో, అడగడం ద్వారా నో అవి రావు! అందుకు పోరాడాలి! ఏదో రకంగా తీసుకోవాలి! లేని పక్షం లో 2030 తర్వాత సింగరేణి పరిస్థితి దారుణంగా ఉంటుంది. కొత్త గనులు రానిపక్షంలో,పాత గనుల మూత వల్ల 10 వేలకు పైగా కార్మికులు సర్ప్లస్ అయ్యో ప్రమాదం ఉంటుంది.ఈ ప్రమాదంను గుర్తించాలి!సింగరేణి 'అటానమస్' భారతదేశం లోనే మొట్టమొదటి ప్రభుత్వ రంగ సంస్థ! సింగరేణి విస్తరణ ఒడిశా లోని నైని వరకు జరుగున్నప్పటికీ, ఇటు రాష్ట్రం లోను కొత్త బొగ్గు బ్లాకులు ఉద్యోగాల కోసం,ఉన్న ఉద్యోగుల ఉద్యోగాల పరిరక్షణ కోసం అవసరం! అనివార్యం! సంస్థను బతికిద్దాం. బతుకు దాం.






**ఎండి. మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు, 9951865223**

# దేవరకొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం

- మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం నాశనం
- విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- ఏఎస్పీ పి. మౌనిక ఐపీఎస్

**దేవరకొండ, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** క్రమశిక్షణ, అంకుఠిత సాధన లక్ష్యంతో చదువులు పూర్తి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు తమ లక్ష్యాలను భుజస్కందాల మీద వేసుకొని కఠోరమైన శ్రమతో పనిచేయాలని, ప్రతి ఒక్కరికీ యుక్త వయస్సు జీవితంలో చాలా ముఖ్యమైందని . ఈ ప్రాయంలోనే వారి భవిష్యత్‌కు పునాదులు పడతాయని ఏఎస్పీ పి. మౌనిక ఐపీఎస్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం. నర్సింహులు తెలిపారు. నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆదేశానుసారం మిషన్ పరివర్తన్ -యువతేజం కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ పి. మౌనిక ఐపీఎస్ పాల్గొన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం. నర్సింహులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక ఉన్నతమైన ఆశయాల కోసం, లక్ష్యాల కోసం ఎలా ముందుకు వెళ్లాలి, అనే విషయాన్ని వెల్లడించారు. విద్యార్థులు ఆటలతోపాటు,చదువు యొక్క ప్రాముఖ్యత, ఎలా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారో తన జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.యువత మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఒక్కసారి వీటికి బానిస అయితే జీవితాంతం కోల్పోవడం చాలా కష్టం అవుతుంది అని అన్నారు. మాదకద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనమని, ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి దూరాలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైందని అన్నారు. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా నల్ల మందు, మార్ఫింగ్, చరస్, కొకైన్, ఎల్ఎస్‌డి, మొదలైన మాదకద్రవ్యాలు చాలా ప్రమాదమని అన్నారు. వీటిని అలవాటు పడిన విద్యార్థులు యువకులు, చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని అన్నారు.
ఒక్కసారి దీనికి బానిసైలు అయిన తర్వాత ఎంతటి ఆకృతాలు నేరాలు చేయడానికి అయినా వెనుకాడరని అన్నారు. ఎంతో ఉత్తమమైన లక్ష్యాలను ఎంచుకున్న విద్యార్థులు,యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల విద్యాధికారి మాతృ నాయక్,పాఠశాల ప్రిన్సిపల్ చేరుపల్లి శ్రీనివాసులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నర్సింహులు, ఎస్సై అజ్మీర రమేష్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థికి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బకాయి జీతాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేత



**వీపనగండ్ల, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని ఆస్పత్రి ముందు ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం మెడికల్ అధికారి ప్రియాంకకు తమ డిమాండ్ల సాధన కోసం వినతి పత్రం ఇచ్చారు.కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు మాట్లాడుతూ రోగుల సంరక్షణ, సెక్యూరిటీ, సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న మా అందరికీ గత ఆరు నెలల నుండి జీతాలు రాక కుటుంబ పోషణకు, ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. బకాయి జీతాలు రెండు మూడు రోజులలో విడుదల చేయకపోతే తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాకర్, శైలజ, అలివేల,పార్వతమ్మ, బాలేశ్వరమ్మ, నాగమ్మ, వరలక్ష్మి, గణేష్, ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట,బిజినపల్లి మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించడంతో శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తిమ్మాజిపేట మండల కేంద్రానికి చెందిన కదిరే పాండు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయలు,అదే మండలానికి చెందిన అమ్మపల్లి గ్రామ పార్టీ కార్యకర్త సంక బాలరాజు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయలు మరియు బిజినపల్లి మండలంలోని కార్కొండ గ్రామానికి చెందిన బొట్క భీముడు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వీరందరూ బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు మరణించడంతో వారికి పార్టీ ప్రమాద బీమా పథకం కింద ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చెక్కులను మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని అన్నారు. పార్టీల మనుగడ పార్టీ కార్యకర్తల మీద ఆధార పడి ఉంటుందని, ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ కార్యకర్తలకు మిగతా ఏ పార్టీలకు లేని విధంగా భీమా సదుపాయం కల్పించారన్నారు. వారి ప్రీమియంను కూడా పార్టీ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు.పార్టీ కోసం పని చేసే వారికీ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ



అండగా నిలుస్తుందని అన్నారు.గ్రామా స్థాయి నుండి పార్టీని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ పరంగా ఏ ఇబ్బందులు తలెత్తినా వారి తరుపున పోరాటం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వక్ఫ్ దుకాణాల అద్దె ఏడాదికి 11 శాతం పెంచాలి

- వినతిపత్రం అందించిన దుకాణ అద్దెదారులు



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ దుకాణాలకు ఏడాదికి 11శాతం చొప్పున అద్దె పెంచాలని వక్ఫ్ కాంప్లెక్స్ దుకాణ అద్దె దారులు టెనెంట్స్ అసోసియేషన్ సభ్యుల తో కలిసి వక్ఫ్ కార్యాలయ ఉద్యోగి షేఖ్ ఫరీద్ అహ్మద్ కు శుక్రవారం వినతి పత్రం అందించారు. కమిటీ వారు ఒకేసారి మూడేళ్లకు సంబంధించి 33 శాతం అద్దె పెంచడానికి నిర్ణయించడం వల్ల మాపై అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. రెండేళ్లకు సంబంధించిన డబ్బులు ఒకే ఏడాదిలో చెల్లించడం భారంగా మారిందని వక్ఫ్ నిబంధనల ప్రకారం 11 శాతం పెంచాలని వారు కోరారు. దీనికి తోడు మున్సిపల్ టాక్స్, మెయింటెనెన్స్ సైతం దుకాణాల అద్దెదారులే భరిస్తున్నారని వారు పేర్కొన్నారు. మూడేళ్లకు ఒకసారి పెంచడం కాకుండా ఏడాదికి ఒకసారి బేసిక్ అద్దె మీద 11 శాతం అద్దె ను పెంచాలని వారు కోరారు. తాము జనవరి 2025 మాసం నుంచి అద్దె పెంచడానికి సుముఖంగా ఉన్నామని , కానీ బేసిక్ అద్దె మీద 11శాతం పెంచడం పట్ల కమిటీ నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. జనవరి నెల నుంచి 11 శాతం చొప్పున అద్దె పెంచడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా ఖాన్, షేక్ వాజిద్, మహ్మద్ అలీమ్, ముస్తాక్ అహ్మద్, మహమ్మద్ కరీం, ఆదిల్, సయ్యద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# 16 నామినేషన్లు దాఖలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శుక్రవారం 13 మంది అభ్యర్థులు16 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం నామినేషన్లు వేసిన వారిలో భారతీయ జనతా పార్టీ నుండి పులి సరోత్తమ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.తక్కిన 12 మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు.వారిలో ఏలే చంద్రమోహన్,ఎస్.సుందర రాజ్, దామెర బాబురావు,పూల రవీందర్,తలకోల పురుషోత్తం రెడ్డి,డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్,కంటే సాయన్న, జంగిటి కైలాసం,గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.పింగిలి శ్రీపాల్ 2 సెట్లు, అలుగుబెల్లి నర్సిరెడ్డి 3 సెట్ల నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారని ఆమె వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్,వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఉన్నారు.

# మహిళలు క్రీడల్లో రాణించాలి

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లాలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన మూడవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో భాగంగా నారాయణపేట జిల్లా నుండి ఆర్మ్డ్ రిసర్వ్ విభాగంలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి లాంగ్ జంప్ లో 4.10 మీటర్లు జంప్ చేసి బ్రౌన్ మెడల్ సాధించడం జరిగింది, శుక్రవారం ఉదయం ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఎస్పీ మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణికి మెడల్ ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. క్రీడలలో మహిళలు రాణించాలని తెలిపారు.క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని క్రీడలు శారీరక, మానసిక



ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడాకారులు కృషి పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణం అని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ తెలిపారు.

# ఉపాధ్యాయుల గొంతుకను మండలిలో వినిపిస్తా..

- గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు
- టీచర్ల సమస్యలను పట్టించుకోలేదు..
- బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య..



**సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** తనను ఎమ్మెల్సీగా ఓటు వేసి గెలిపిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుక వినిపిస్తా అని కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ జిల్లాల బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన తపస్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు మద్దతును తెలుపుతున్నట్లుగా లేఖను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బీజేపీ కోరుకుంటున్నారని, ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పట్టారన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలన సైతం అదే పంథాలో సాగుతుంది అన్నారు. ఉపాధ్యాయులు తనకు మద్దతు పలికి అఖండ విజయం కట్టబెట్టాలని కోరారు. బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ...బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, ప్రశ్నించే గొంతుకలైన బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు పలికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో రఘువర్ధన్ రెడ్డి, మురళి ధర్, నర్సారెడ్డి, లక్ష్మన్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అనవసరమైన విమర్శలు మానుకోవాలి

**హుస్నాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** బీఆర్ఎస్, బిజెపి పార్టీలు అనవసరమైన విమర్శలు మానుకొని బీసీలకు న్యాయం చేసేందుకు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కెసిఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఇంటికే పరిమితమైందని బయటకు వివరాలు వెల్లడించలేదన్నార్. బిఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణన సర్వేలో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పాల్గొనలేదని మండిపడ్డారు. వాళ్లకు కుల గణన గురించి బీసీల గురించి మాట్లాడే నైతికహక్కు లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశవ్యాప్తంగా జనాభా లెక్కల తో పాటు కుల గణన సర్వే చేపట్టాలన్నారు. ఈ సర్వేలో బీసీల లెక్క తేలిందని, తమ ప్రభుత్వంలో బీసీలకు



న్యాయం జరుగుతుందన్నారు. సర్వేపై ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేస్తామన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు.పిఓ, ఏపీవో,మైక్రో అబ్జర్వర్లు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు.పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని,పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లు తెరిచి చూపించాలని,అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓఏపి ఓ లుఅవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని,ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని



ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం-16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్‌కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు,ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని,వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని ఆయన తెలిపారు. అలాగే స్టాట్యూరీ నాన్ స్టాచ్యుటరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలని,మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు.ఆర్డిఓ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డ,ఎల్డిఎం శ్రామిక్,ఎన్నికల శిక్షకులు కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి

- అపజయాలకు కృంగిపోవద్దు
- విజయం సాధించే వరకు విశ్రమించకూడదు
- నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ సదస్సు

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని విద్యార్థులకు, యువతలో ప్రేరణ ఇవ్వడానికి ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం, పెంపొందించడానికి రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో భారీగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో నేర్చుకున్న విషయాలను సరైన విధంగా రాయలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారిందని,దీని కారణంగా వారు మానసికంగా ఒత్తిడికి లోనవుతూ, కొన్నిసార్లు ఆత్మవిశ్వాసం కోల్పోయి తప్పుదారుల్లో వెళ్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, జీవితంలో ప్రతి ఒక్కరికి అపజయం ఎదురవుతుందని, దాంతో కృంగిపోవద్దని తిరిగి దానిపై పోరాడాలని విజయం సాధించేవరకు కష్టపడాలని విద్యార్థులకు సూచిస్తూ ప్రణాళిక బద్ధంగా చదువుకొని పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. జీవితంలో ప్రతి ఒక్కరికీ అపజయం సహజం. దానిని ఓటమిగా భావించకుండా, మరింత కృషి చేసి విజయాన్ని సాధించే దిశగా ప్రయత్నించాలి, పరీక్షల్లో ప్రణాళికాబద్ధంగా సిద్ధం అయితే ఉత్తీర్ణత సాధించడం సులభమవుతుంది తగిన సమయపాలన, సక్రమమైన ప్రాక్టీస్ ద్వారా ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయడం అలవాటు చేసుకోవాలి. ప్రస్తుతం పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అవ్వడంతో




జీవితాన్ని కోల్పోయామనే భావనకు లోనవుతున్నారు. ఇది సరైన దృక్పథం కాదని, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతస్థాయికి చేరినవారూ ఏదో ఒక దశలో అపజయాన్ని ఎదుర్కొన్న వారేనని అపజయం అనేది విజయానికి మొదటి మెట్టుగా భావించి, మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి తనలో తను ప్రేరణ రగిలించుకుంటూ నిరంతర జ్ఞాన సమపార్జన చేస్తూ ఉండాలని తద్వారా పరీక్షల్లో చాలా సులభంగా సమస్యలను వివరించగలుగుతామని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటూ తనని తాను నమ్ముకోవడం ముఖ్యమని సూచించారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రమేష్ కుమార్, డి ఐ ఓ వెంకటరమణ, ఆర్డీవో బన్సీలాల్, తాసిల్దార్ విష్ణు వర్ధన్ రావు వివిధ పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు



**చంపాపేట్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను దక్షిణ తూర్పు మండలం టాస్క్ ఫోర్స్, డబీర్ పుర పోలీసులు అరెస్టు చేశారు. మలక్పేట ఏసీపీ శ్యాంసుందర్, డబీర్ పుర సీఐ నానూనాయక్‌తో కలిసి అదనపు డీసీపీ స్వామి కేసు వివరాలు వెల్లడించారు.
ఆయన కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారంతో దక్షిణ తూర్పు మండలం టాస్క్ ఫోర్స్, డబీరపుర పోలీసులు బుధవారం సాయంత్రం న్యూచంచల్ గూడ రోడ్డులో నిఘా పెట్టి నకిలీ సర్టిఫి కెట్లు అమ్ముతున్న షాలిబండకు చెందిన ప్రైవేటు టీచర్ అబ్దుల్ ఖదీర్ (47), డబీర్ పురకు చెందిన మహమ్మద్ షకీల్ (37)లను పట్టుకున్నారు. కీలక నిందితుడు ఉత్తర వివరాలు వెల్లడిస్తున్న అదనపు డీసీపీ స్వామి ప్రదేశ్‌కు చెందిన సంజయ్ శర్మ పరారీలో ఉన్నారు. ధ్రువీకరణ పత్రాలు అవసరమున్న వారి వివరా లను ఆన్లైన్లో ఉత్తరప్రదేశ్‌కు పంపించి.. సంజయశర్మ తయారు చేసిన నకిలీ సర్టిఫికెట్లను కొరియర్‌లో తెప్పించి ఇక్కడి వారికి విక్ర యిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదే శ్లోని వివిధ విశ్వవిద్యాలయాల పేరిట రూపొందించిన 91 నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అబ్దుల్ ఖదీర్ గతంలోనూ ఇలాంటి కేసులో అరెస్టయి జైలుకు వెళ్లొచ్చాడు. సంజయ్ శర్మను అరెస్టుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసుల సిబ్బంది అధికారులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## దక్షిణాదిలో తొలిసారిగా బుద్ధవనంలో పఠణోత్సవం

- పాల్గొన్న115 మంది అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు, తెలంగాణ పర్యాటక కార్యదర్శి స్మిత సబర్వాల్

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** సికింద్రాబాద్‌కు చెందిన మహా బోధి బుద్ధ విహార మరియు అంతర్జాతీయ తిపిటక సంగాయన మండలి (లైఫ్ ఆఫ్ బుద్ధ దమ్మ పౌండేషన్ ఇంటర్నేషనల్), తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో నాగార్జునసాగర్ లోని బుద్ధవనంలో శుక్రవారం దక్షిణ భారతదేశపు తొలి అంతర్జాతీయ తి పిటక పఠనోత్సవం ప్రారంభమైనదని మహా బోధి బుద్ధ విహార సీనియర్ బౌద్ధాచార్యుడు ఆనంద బంతే తెలిపారు. బుద్ధవనం ప్రవేశద్వారం వద్దకు చేరుకున్న వివిధ దేశాల బౌద్ధ భిక్షువులను తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారుల నృత్యాలతో, డప్పుల వాయిద్యాలతో బుద్ధుని బొమ్మ లతో అలంకరించిన పల్లకితో అశోక ధర్మచక్రం నుండి సాగిన ధర్మ యాత్రలో మన దేశం నుండి 27 మంది, దక్షిణాసియా దేశాలైన శ్రీలంక ,కంబోడియా ,వియత్నాం, థాయిలాండ్‌ల నుండి 88 మంది బౌద్ధ భిక్షువులు పాల్గొని స్థూప వనములో నిర్మించిన బౌద్ధ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహా స్తూపం లోపల ఆనంద బంతే ఆధ్వర్యంలో తిపిటక పఠణోత్సవ ప్రారంభ సమావేశంలో బుద్ధవనం రూపశిల్పి చెన్నూరు ఆంజనేయ రెడ్డి బౌద్ధ భిక్షువులకు ఆహ్వానం పలికి బుద్ధ వన నిర్మాణ



నేపథ్యాన్ని, విశిష్టతలను తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలని గత 20 ఏళ్లుగా ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ తిపిటకా పఠణ మండలి వ్యవస్థాపకరాలు వాంగ్ మే డిక్సీ ఈ సందర్భంగా హాజరైన బౌద్ధ భిక్షువులకు బుద్ధ వందనాలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో బుద్ధుని ధర్మ చక్ర ప్రవర్తన సూత్రాన్ని, బుద్ధ వచనాలను వివిధ దేశాల బౌద్ధ భిక్షువులు గానం చేశారు. మధ్యాహ్నం జరిగిన రెండో సమావేశంలో హాజరైన వారిలో సీనియర్ బౌద్ధ భిక్షువులైన ఇట్టకా మహాధర కు గౌరవ వందనాన్ని సమర్పించే కార్యక్రమాన్ని ఆనంద బంతే నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌ను మహాబోధి బుద్ధ విహార అధ్యక్షులు కశ్యప బంతే బుద్ధ ప్రతిమను బహూకరించి సత్కరించారు. బుద్ధవనం ఓ ఎస్ డి సుధాన్ రెడ్డి పర్యటక శాఖ కార్యదర్శికి బుద్ధవనం జ్ఞాపికను



బహికరించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ బుద్ధ వనంలో ఇటువంటి గొప్ప కార్యక్రమం జరగడం సంతోషకరమైన విషయమని ఇటువంటి కార్యక్రమాల కు తెలంగాణ పర్యటక శాఖ తగు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం వాంగ్ మే డిక్సీకి బుద్ధవనం జ్ఞాపికను బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహాబోధి బుద్ధ విహార భిక్షువులు బుద్ధ పాల, సంఘ పాల, థాయిలాండ్ కు చెందిన ప్రసుబన్ ఖసియాంగు, ప్రపలాద అమూల్ పోల్మన్, కంబోడియాకు చెందిన ధర్మసిరి, వియత్నాంకు చెందిన హూ య న్ మిన్ దాన్, లావోసుకు చెందిన ఎనాయ్ భౌలాఫి%శీ% భిక్షువులు, బ్రెజిల్కు చెందిన ఉపాసక నెల్సన్ చమ్మఫిలో, బుద్ధ వనం అధికారులు సుధన్ రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, శాసన, రవిచంద్ర, శ్యాంసుందర్రావు వీరితోపాటు బౌద్ధాభిమానులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్



**చంపాపేట్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** ప్రజల సమస్య పరిష్కారానికి అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమ ఫలాన్ని అందించి సైదాబాద్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్ది తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా తీసుకోవాలని సన్ షైన్ కాలనీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల ఆదేశం అనుసారంగా డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో డ్రైనేజీ, మంచినీరు సరఫరా, సీసీ రోడ్డు రవాణా స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని సూచించారు. హనఫియా మసీద్ కాలనీ పరిసరాల ప్రాంతాల్లో వైపుగా పెరిగిన చెట్ల కొమ్మను తీయించారు. విద్యుత్ వైర్, చీకటిలో వెలుగు కనిపియడానికి వాహనదారులకు అడ్డంగా రాకుండా, రోడ్డు పక్కన ఎలాంటి సమస్య తల్లెత్తుకుండా ఉండేందుకు, రోడ్ల కాలనీ నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత పరిరక్షణ కల్పించడమే బాధ్యతగా తీసుకొని నీట్ అండ్ క్లీన్ చేయించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిశుభ్రత పరిరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధ్యక్షులు మాట్లాడుతూ... స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత పారిశు ధ్య సిబ్బంది అధికారులు సూచనల మేరకు తగు జాగ్రత్తలు పాటించి వర్షాకాలంలో డ్రైనేజీ మరమ్మతులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని అధ్యక్షులు అజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వెంకన్న, సూపర్వైజర్ రాజ్ కుమార్ కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో దారుణం

- ఫస్ట్‌క్లాస్ విద్యార్థులను పిక్నిక్‌కు తీసుకెళ్లిన స్కూల్ యజమాన్యం
- పిక్నిక్ వెళ్ళిన చోట బస్సు డ్రైవర్ ఆరు సంవత్సరాల బాలిక పట్ల అసభ్య ప్రవర్తన
- బస్సు డ్రైవర్ అరెస్ట్

**శంషాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** శంషాబాద్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో దారుణం జరిగింది. స్కూల్ యజమాన్యం ఫస్ట్ క్లాస్ విద్యార్థులను పిక్నిక్ తీసుకెళ్లారు. పిక్నిక్ కి వెళ్ళిన చోటే అదే స్కూల్ బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న జోసఫ్ రెడ్డి మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఫస్ట్ క్లాస్ చదువుతున్న ఆరు సంవత్సరాల విద్యార్థినిపై అదే స్కూల్లో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న జోసెఫ్ రెడ్డి అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించటంతో, శుక్రవారం బాలిక బంధువులు స్కూల్లో ఆందోళన వ్యక్తం చేశారు.

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ యజమాన్యం గత నాలుగు రోజుల కింద పిక్నిక్కి తీసుకెళ్లారు. ఒకటవ తరగతి చదువుతున్న ఆరు సంవత్సరాల బాలిక టాయిలెట్ కోసం బాత్రూంలోకి వెళ్ళగా, అక్కడ ఉన్న బస్సు డ్రైవర్ జోసఫ్ రెడ్డి బాలికతో అసభ్యంగా ప్రవర్తించారు. పిక్నిక్ ముగించుకుని వచ్చిన నాలుగు రోజుల తర్వాత బాలిక తన అమ్మమ్మకు విషయం చెప్పడంతో శంషాబాద్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ కు సమాచారం అందించారు. సమాచారాన్ని గోపాల్ యాదవ్ ఆర్జిఐ, సీఐ బాలరాజుకు అందించారు. వెంటనే పోలీసులతోకలిసి ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ వెళ్లారు. బస్సు డ్రైవర్ని బాలిక



గుర్తుపట్టి ఇతనే తనతో అసభ్యంగా ప్రవర్తించారని పోలీసులకు తెలపడంతో పోలీసులు జోసెఫ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అసభ్యంగా ప్రవర్తించిన డ్రైవర్ జోసఫ్ రెడ్డి పై మంచాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.స్కూల్ కి సంబంధించిన పేరెంట్స్ కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఇలాంటి ఘటనలు జరుగుతూనేఉన్నాయి. ఎన్నిసార్లు స్కూల్ మేనేజ్మెంట్కు చెప్పిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో కలిసి పేరెంట్స్ కమిటీ ఆందోళన వ్యక్తం చేశాయి. అమ్మాయిల జోలికి వెళ్లకుండా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘంలు ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులు స్కూల్ కార్యాలయం ముందు కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. వెంటనే పోలీసులు వారిని వారించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు బాలిక బంధువులు మొరపెట్టుకున్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



**వీపనగండ్ల, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి అంటేనే భారమవుతున్న పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.వీపనగండ్ల మండల పరిధిలోని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, బొల్లారం సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా జంగిటి కైలాసం నామినేషన్



**హయత్‌నగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** శుక్రవారం, వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టి యు టి ఎఫ్) అధికారిక శాసన మండలి అభ్యర్థిగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జంగిటి కైలాసం మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకులు అందరూ ప్రతి ఒక్కరూ మీ మొదటి(1) ప్రాధాన్యత ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, కార్యనిర్వాహక అధ్యక్షులు ధార గణేష్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, కుమ్మరికుంట్ల క్రిష్ణయ్య, యాదాద్రి – భువనగిరి జిల్లా అధ్యక్ష – ప్రధాన కార్యదర్శులు కడెం సోమయ్య, ఉయ్యాల బిక్షమయ్య, మబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దారావత్ కిషన్ నాయక్, కార్యదర్శి మిట్టకోళ్ల రవి, జనగాం జిల్లా అధ్యక్ష – కార్యదర్శులు రాగుల వెంకటేశ్వర్లు, నిమ్మ భగవాన్ రెడ్డి, మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పంబళ్ల రాజు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కేతావత్ బాబులాల్ నాయక్, రాష్ట్ర సహాధ్యక్షులు వనం దశరథ, పంతంగి సత్తయ్య, బొడ్డుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి

**నంగునూరు, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలికి ఎమ్మెల్సీగా,పీ ఆర్ టీ యూ అధికారిక అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగ మహేందర్ రెడ్డి, కవిత దంపతులు సిద్దిపేట నియోజక వర్గంలోని చారిత్రక కోనాయిపల్లిలోని సెంటిమెంట్ ఆలయం అయిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నామ పత్రాలను స్వామివారి పాదాల వద్ద పెట్టి అర్చనలు చేశారు. స్వామి సన్నిధిలో నామ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి మహేందర్ రెడ్డిని ఆశీర్వదించారు. ప్రత్యేక పూజల అనంతరం పి ఆర్ టి యు కార్యకర్తలతో కలిసి వెళ్ళి సిద్దిపేటలోని రంగధాంపల్లి చౌరస్తాలో అమరవీరుల స్థూపానికి నివాళులు ర్పించారు. ఇక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తాలోని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవకే తన జీవితం అంకితం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.ఎమ్మెల్సీగా గెలిస్తే జీవితాంతం విద్యారంగ, ఉపాధ్యాయ, సమాజ సేవకు పునరంకితం అవుతానని అన్నారు. తన అభ్యర్థిత్వానికి మ్యాండేట్ ఇచ్చిన పి ఆర్ టి యు నాయకత్వానికి కార్యకర్తలకు, అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్న ఇతర ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిఆర్టియు, ఇతర అధ్యాపక



సంఘాల కార్యకర్తలతో కలిసి ర్యాలీగా కరీంనగర్ వెళ్లి నామ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనా రెడ్డి, ఆదరాసుపల్లి శశిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## యుపీఎస్ విధానానికి వ్యతిరేకంగా నిరసన



- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున్ చంద్రం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** యుపీఎస్ విధానానికి వ్యతిరేకంగా శుక్రవారం ఉపాధ్యాయులు, టీఎస్ సిపిఎస్ ఈ యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున్ మెదక్ జిల్లా కోశాధికారి మైలారం చంద్రం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. చిన్నశంకరంపేటలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 1, 2025న, కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రవేశపెట్టబోయేటువంటి యూపీఎస్ విధానానికి వ్యతిరేకంగా స్థానిక గర్ల్స్ హై స్కూల్ మెదక్ గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ మెదక్ నందు యుపిఎస్ కు వ్యతిరేకంగా చేయబోయే ధర్నాను ఉద్దేశించి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలో ఉన్నటువంటి తెలుగు ఇంగ్లీషు మరియు హిందీ ఉపాధ్యాయులు విరామ సమయంలో పాల్గొని నిరసన తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈ యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున్, మెదక్ జిల్లా కోశాధికారి మైలారం చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- కాలనీలో 7258 కుటుంబాలకు చెందిన 30 వేల జనాభా

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఇప్పటివరకు వచ్చిన7258 కుటుంబాలకు చెందిన 30 వేల జనాభాకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్ల అధికారులకు ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండలం, జిహెచ్ఎంసి పరిధిలోని కొల్లూరు టు బి హెచ్ కె కాలనీలో, కాలనీ ప్రజలు, ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ఇప్పటివరకు 7258 కుటుంబాలకు చెందిన సుమారు 30 వేలకు పైగా జనాభా నివసిస్తున్నట్లు తెలిపారు. ఇంకో 30 వేల మంది జనాభా కాలనీకి వచ్చే అవకాశం ఉందన్నారు. కాలనీలో పట్టణాన్ని తలపించేలా అన్ని రకాల వసతులు కల్పించాలని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రము, తాగునీటి వసతి, మురుగునీటి పారుదల వ్యవస్థ,లిఫ్ట్ మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు,బస్సు సౌకర్యం, టెలి కమ్యూనికేషన్స్ సౌకర్యం, రేషన్ దుకాణం, పోలీస్ సెక్యూరిటీ తదితర అన్ని రకాల



సౌకర్యాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఎక్కువ మంది ప్రజలు స్థిరపడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో మౌలిక సదుపాయాలు ప్రస్తుత అవసరాలకు సరిపోవని మానవీయమైన మరియు సాంకేతిక మౌలిక సదుపాయాలు కల్పన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.కాలనీలో నివసించే కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రాథమిక విద్య అనేది చాలా కీలకమైనదని, ఇందుకోసం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల సంఖ్యకు సరిపడా అవసరమైన సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉన్నత పాఠశాల కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కాలనీలో అంగన్వాడీ కేంద్రము, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జనాభా సంఖ్య కనుగుణంగా ఆశా కార్యకర్తలను, ఏఎన్ఎం లను సబ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.

### తాగునీటి వసతి, మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు

కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రతి ఇంటికి త్రాగునీటి వసతి కల్పించాలని గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న తాగునీటి వసతి వ్యవస్థకు అదనంగా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కాలనీలోని వివిధ టవర్లలో లిఫ్ట్ వ్యవస్థలు మరమ్మత్తులకు చేపట్టాలన్నారు. లిఫ్ట్‌లలో సమస్య తెలిసేలా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు, సంబంధిత అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని ఎలుగొండ కవిత నిరాహార దీక్ష

**దీక్షకు వివిధ సంఘాల నాయకుల మద్దతు**

**ఉర్కొండ ఫిబ్రవరి 7 ( జనం సాక్షి ):**



వారం రోజులుగా తనకు రావలసిన డబ్బులు ఇవ్వాలని తనకు న్యాయం చేయాలని నిరాహార దీక్ష చేపట్టిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది .వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని జగబోయినపల్లి గ్రామంలో ఏలుగొండ కవిత భర్త పేరు కృష్ణ రెడ్డి గత ఆరు నెలల క్రితం తీవ్రమైన అన్యాయం జరిగిందని. జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన వెలుగొండ కలమ్మ భర్త సుధాకర్ రెడ్డి , తలకొండపల్లి మండలం మాదాయ పల్లి కి చెందిన ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ కవిత భర్తకు మాయమాటలు చెప్పి ఆయన పేరుట ఉన్న ఎకరం భూమిని ఏమాత్రం డబ్బులు ఇవ్వకుండా.మాదాపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య కు భూమిని పట్టజేయడం జరిగిందనీ ,ఇట్టి విషయం కృష్ణారెడ్డి భార్య ఆయన కవితకు తెలియదు. ఆమెకు తెలిసిన తర్వాత నా భర్తకు మందుతాపి అక్రమంగా నా భూమిని పట్టా చేసుకుంటారా అని సదరు వ్యక్తులను ప్రశ్నిస్తే వారు మలసటి రోజు కవితకు చెందిన ఎకరం పత్తి చేను అర్ధరాత్రి టక్టర్ నాగాండ్లతో దున్నించారు. ఇదేమి న్యాయమని గ్రామస్తులు కవిత గారి నుండి 12 లక్షల అక్షరాల 12 లక్షల రూపాయలు బలవంతంగా తీసుకొని పెంటయ్య ద్వారా కృష్ణారెడ్డి కూతురు పేరా చేయడం జరిగింది. పై డబ్బులలో న్యాయంగా వారికి ఎంత రావాలో అంత తీసుకొని మిగతా రూపాయలను తిరిగి తనకు ఇవ్వాలని గ్రామ నడిబొడ్డున గత మూడు రోజులుగా వెలుగొండ కవిత ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆమెకు సంఘీభావంగా ధర్నా శిబిరాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి ఆమెకు అండగా ఉంటామని సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ లు డబ్బులు ఇచ్చే వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భీమని వీరస్వామి , మేకల రాజేందర్ ,కానుగుల జంగయ్య ,కిరణ్ మాదిగ,తాడెం చిన్న,మూర్తిగారి మల్లేష్ ,ముత్తుగారి , ఆయిల్ సదానంద గౌడ్,జగన్ ,కొమ్ము రాజు. రాధాకృష్ణ ,రమేష్, రమేష్ చారి, బెల్లం సురేష్,బచ్చులకూర కృష్ణయ్య,జగబోయినీపల్లి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**హైదరాబాద్ (జనంసాక్షి)**



**హెల్త్ కార్డులపై త్వరలో సమీక్ష**
**టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు మంత్రి దామోదర రాజనర్సింహ్మ హామీ**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ తెలిపారు. హెల్త్కేర్డుల విషయంలో త్వరలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులతో సమీక్ష చేస్తానని ప్రకటించారు. ప్రజలు, జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో రాజీపడేది లేదన్నారు. అందుకే ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచినట్టు వివరించారు. గురువారం హైదరాబాద్లోని బంజారాహిల్స్లో ఉన్న మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధి బృందం మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా హెల్త్కేర్డులు సరిగ్గా పనిచేయడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్నా ప్రయివేటు. కార్పొరేట్ ఆసుపత్రులు పట్టించుకోవడం లేదని గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం రూపొందిస్తున్న కొత్త ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని కోరారు. ఉ ద్యోగుల నుంచి వసూలు చేసే ఒక శాతం కంట్రిబ్యూషన్ను జర్నలిస్టులకు సంబంధించి ప్రభుత్వమే భరించా లని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి ఈ విషయాన్ని పరిశీలి స్తామని ఫెడరేషన్ నాయకత్వానికి హామీ ఇచ్చారు.

త్వరలో ఆరోగ్యశ్రీ అధికారులతో జర్నలిస్టుల విషయమై సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు గుడిగ రఘు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. విజయ, హెచ్ఐయూజే అధ్యక్షులు బి. అరుణ్ కుమార్, బి. జగదీశ్వర్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



## వాహనంలో ఇరుక్కుని ఇద్దరు దుర్మరణం



**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి)**

పెద్దమందడి మండలం వెల్టూరు జాతీయ రహదారి 44 పై ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందినట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు, పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కర్నూల్ జిల్లా నందికొట్కూరుకు వెళ్తున్న సందర్భంలో వెల్టూరు స్టేజి రాగానే ముందు వెళ్తున్న ఓ కంటైనర్ లారీ సడెన్ బ్రేక్ వేసింది. దీంతో దాని వెనకాల ఉన్న రెండు కార్లు సైతం ఆకస్మాత్తుగా వేగం తగ్గించాయి. ఈ క్రమంలో వాటి వెనకాల వస్తున్న మరో భారీ కంటైనర్ రెండు కార్లను ఢీకొట్టింది. దీంతో రెండు కంటైనర్ల మధ్యలో ఉన్న కార్లలో ఒకటి నుజ్జు నుజ్జు అయింది. నుజ్జు అయిన కారు లో కుటుంబం 6 గురు ప్రయాణం చేస్తున్నారు వారి లో యజమాని భార్య సిద్ధ (45) అక్కడికక్కడే మృతిచెందగా,మనుమడు సాఫియన్ (10) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని మృతి చెందారు. మహారాష్ట్ర, హర్యానాకు చెందిన కంటైనర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు,

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

**సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్**

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి)**



ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.
గత వారం పదవీ విరమణ చేసిన గోపాల్ పేట గెజిటెడ్ హెడ్మాస్టర్ టి.రమాకాంత్ ను సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.వనపర్తి రేడియంట్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో రమాకాంత్ దంపతులను వేదిక సభ్యులు శాలువా పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఒక నాటికి ఇప్పటికీ విద్యా బోధనలో చాలా మార్పులు వచ్చాయని పోటీ ప్రపంచానికి తగిన రీతిలో విద్యార్థులను తీర్చిదిద్దాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.దాదాపు 35సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయడంలో రమాకాంత్ మంచి ప్రగతిని సాధించారని కొనియాడారు.కళాకారుడిగా అతని ప్రతిభ ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళా వేదిక ప్రతినిధులు జనజ్వాల,కందూరు నారాయణ రెడ్డి, డిసీఇబి జిల్లా సెక్రటరీ సూర చంద్ర శేఖర్, దేశ్ రాములు యాదవ్,సత్తార్, వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,బండారి శ్రీనివాసులు,నందిమల్ల రాములు, గంధం నాగరాజు, హెచ్.బాలస్వామి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**రాయికోడు, ఫిబ్రవరి 7 (జనం సాక్షి)**



పాఠశాలల్లో నెలకొన్న పలు మౌలిక వసతులు (పర్చేస్ ఐటమ్స్) ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ (డి ఆర్ ఎల్) ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడు లోని బిసి, ఎస్సి, హాస్టల్స్ తో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్, అల్లాపూర్ చౌరస్తాలోని బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిఏ హనుమాన్లు, మండల ప్రత్యేక అధికారి జగదీష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజుల క్రితం మంత్రి దామోదర్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని పలు హాస్టల్స్ పలు పాఠశాలలను సందర్శించిన సమయంలో విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. తమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రికి విన్నవించారు. తక్షణమే స్పందించిన మంత్రి త్వరలోనే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే మంత్రి సూచన మేరకు డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ప్రతినిధుల బృందం, సభ్యులు శ్రీమతి మున్సిత, ప్రీతం, రాధాకృష్ణ లు మంత్రి పిఏ తోపాటు ప్రజా ప్రతినిధులతో కలిసి పాఠశాలలకు వెళ్లి పరిశీలించారు. తమరికి సైన్స్ పరికరాలు ల్యాబ్స్ పరికరాలు, తమకు అవసరం ఉన్న బెడ్స్, కంప్యూటర్స్, టేబుల్స్ తదితర వస్తువులను అందజేయాలని పలువురు విద్యార్థులు ప్రతినిధుల బృందానికి వినతిపత్రం సమర్పించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. తమ సమస్యలను

వెంటనే పరిష్కరిస్తామని వారు హామీలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పాటిల్, ఎం యేసయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాసిత్ పాటిల్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్, ఎంపీడీవో ఎంఎస్ షరీఫ్ ఏపీఎం నర్సింలు, ఈసీ ఈ విష్ణువర్ధన్, నాయకులు ఎం శివకుమార్, సంతోష్ పాల్గొన్నారు.

# లక్ష్మి నర్సింహా స్వామి ఆశీస్సుతో అందరూ బాగుండాలి

**టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



తెలంగాణ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం, యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాన్ని సతీమణి ఉప్పల స్వప్నతో కలిసి దర్శించుకొని వేద పండితుల ఆశీర్వచనం అందుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. తను యాదగిరి లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఆ లక్ష్మి నర్సింహా స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎత్తయిన గుట్టపై ఉన్న ఆలయం. ఇది తెలంగాణలోని ముఖ్య ఆలయాల్లో ఒకటని అన్నారు.

# సత్తాచాటిన భారతీయ పారా సైక్లిస్టులు

**ఆసియా రోడ్ పారాసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలు**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



థాయ్‌లాండ్‌లోని ఫిచిట్ నగరంలో జరుగుతున్న ఆసియా రోడ్ పారాసైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతీయ పారాసైక్లిస్టులు మొదటి రోజు అద్భుత ప్రదర్శన కనబరిచారు. వీరి సంకల్పం, నైపుణ్యం, పట్టుదల అంతర్జాతీయ వేదికపై దేశాన్ని గర్వపడేలా చేసింది. భారత జట్టు ఈ పోటీలో నాలుగు పతకాలు కైవసం చేసుకుంది. వీటిలో ఒక స్వర్ణం, రెండు రజత పతకాలు, ఒక కాంస్యం ఉన్నాయి. ఆసియాలోని శక్తివంతమైన ప్రత్యర్థుల మధ్య పోటీ చేస్తూ ఈ ఘనత సాధించింది. జ్యోతి గడేరియా (మహారాష్ట్ర) మహిళల సీ2 విభాగంలో ఇండివిడ్యువల్ టైమ్ ట్రయల్ లో స్వర్ణ పతకం గెలుచుకున్నారు. అర్షద్ షేక్ (ఆంధ్రప్రదేశ్) పురుషుల సీ2 విభాగంలో ఇండివిడ్యువల్ టైమ్ ట్రయల్ లో రజత పతకం సాధించారు. జలాలుద్దీన్ అన్సారి (బీహార్) పురుషుల సీ2 విభాగంలో ఇండివిడ్యువల్ టైమ్ ట్రయల్ లో కాంస్య పతకం గెలుచుకున్నారు. ప్రశాంత్ అర్కల్ (మహారాష్ట్ర) పురుషుల హ్యాండ్‌సైక్లింగ్ హెచ్4 విభాగంలో ఇండివిడ్యువల్ టైమ్ ట్రయల్ లో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా పారాసైక్లిస్టులు మాట్లాడుతూ ఈ విజయం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ ఘనత సాధించడంలో సహకరించిన కోచ్‌లు, మద్దతుదారులు, దేశానికి కృతజ్ఞతలు తెలిపారు.

# చర్లలో నలుగురు మావోయిస్టు మిలీషియా సభ్యుల అరెస్ట్

**చర్ల (జనం సాక్షి):**

చర్లలో శుక్రవారం పోలీసులు నలుగురు మావోయిస్టు మిలీషియా సభ్యులను అరెస్టు చేశారు. ఈ అరెస్ట్ వివరాలను సిఐ రాజు వర్మ స్థానిక పోలీస్ స్టేషన్ లో జరిగిన సమావేశంలో వివరించారు. మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టు సమీపంలోని తిప్పాపురం రహదారిలో ఎస్సై నర్సిరెడ్డి నేతృత్వంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా తిప్పాపురం వైపు నుంచి ఇద్దరు మహిళలతో సహా నలుగురు పాల్ తీన్ సంచులతో వస్తు పోలీసులు చూసి పరారీ అయ్యారు. వెంబడించిన పోలీసులు వారిని పట్టుకొని విచారణ చేయగా నలుగురు మావోయిస్టుమిలీషియా సభ్యులుగా పనిచేస్తున్నట్టు తేలింది. చత్తీస్గఢ్ లోని బీజాపూర్ జిల్లా పోలంపల్లికి చెందిన గట్టుపల్లి ఊర అలియాస్ సోమన్న, సుక్మా జిల్లా మోర పాల్ చెందిన మడకం ఉంగ, దంతేవాడ జిల్లా అలనార్ గ్రామానికి చెందిన కడితి లక్కే అలియాస్ మంజు, సుక్మా జిల్లాకు గొండపల్లి కి చెందిన సోడి సుక్కి లుగా గుర్తించామన్నారు .పట్టుబడ్డ వీరు వద్ద నుంచి 30 కరపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు.మావోయిస్టు పార్టీ పామేడు ఏరియా కమిటీ డివిసి(డివిజన్ కమిటీ మెంబర్) సభ్యురాలు సుక్కి ఆదేశాలతో ఈ నలుగురు మిలీషియా సభ్యులు ఇటుగా వచ్చారని తెలిపారు. మావోయిస్టు కావాల్సిన సామాగ్రిని తీసుకెళ్లేందుకు వీరు వచ్చినట్లుగా విచారణలో వెల్లడైందని సీఐ తెలిపారు. వీటిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్లు ఆయన తెలిపారు .

# గద్వాల గల్లీలలో గలీజు నీళ్లు

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆయా గల్లీలలో గలీజు నీళ్లు దర్శనమిస్తున్నాయి.డ్రైనేజీ కాలువలు లేక మురికి కూపంగా మారిన 9,10,24 వార్డుల నుంచి వచ్చి ఒకే చోట చేరుతున్న మురికి మీరు ఎవరు పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. గద్వాల పట్టణంలోని 9, 10, 24 వార్డులు డ్రైనేజీ మురుగు కాలువ నీరు ధరూర్ మెట్టు రాయచూరు రోడ్డు రాఘవేంద్ర కాలనీకి వెళ్లే మెయిన్ రోడ్ పక్కల మూడు వార్డుల మురుగు నీరు కాలువల ద్వారా వచ్చి ఒకే దగ్గర నిలిచిపోవడంతో డ్రైనేజీ మురుగునీరు ద్వారా పిచ్చి మొక్కలు తీగలు పారే మొక్కలు పెద్దగా పెరిగి డ్రైనేజీ పక్కనే ఒక పెద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ మురుగునీరు చేరి పిచ్చి మొక్కల తీగలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ అల్లుకుపోయాయి. అయినా విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారులు కానీ జిల్లా ఉన్నతాధికారులు గానీ కన్నెత్తైనా చూడడం లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముగ్గురు కౌన్సిలర్లు గతంలో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన కూడా ఈ మురుగునీరు గురించి పట్టించుకోవడంలేదని, రాబోవు తీవ్ర ఎండాకాలం మురుగు నీరు వల్ల దోమలు, క్రిమి కీటకాలు, విషపురుగులు ఇళ్లల్లో వచ్చి చేరుతాయని ,ఆ మురుగు కాలువల దగ్గర నివాసముంటున్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామని ఆయా కాలనీవాసులు అంటున్నారు. వేసవికాలంలో దోమల వల్ల వచ్చే వైరల్ ఫీవర్లకు లోను కాకుండా వార్డ్ ప్రజలను కాపాడవలసిందిగా, ప్రజలు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తెస్తున్నామని,ఇక్కడ చేరిన డ్రైనేజీ మురుగు నీరు నిలిచిపోయి దోమలకు నిలయంగా మారిందని, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీటిలో చెత్తాచెదారం నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందిగా మారిందని, మురుగు మధ్యనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వార్డు ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి మురుగునీరు చేరకుండా ఎప్పటికప్పుడు

శుభ్రం చేసి డ్రైనేజీ వ్యవస్థను కాలువల ద్వారా ఏర్పాటు చేయాల్సిందిగా ఆయా వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపకులాలకు న్యాయం చేయాలి

**ములుగు ప్రతినిధి, జనవరి 07, జనంసాక్షి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విధానం ద్వారా మమ్మల్ని మరింత వెనుకకు నెట్టి వేసి, మాకు తీవ్ర అన్యాయాన్ని, ఆవేదనను మిగిల్చింది. మాల మాదిగ కుల లా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన గోసంగీ కులాన్ని కేవలం 23,351 జనాభాగా చూయించడం చాలా బాధాకరం, ప్రభుత్వం 2011 లెక్కలు పరిగణన లోకి తీసుకున్నప్పుడు 2024 లో కులగణన ఎందుకు చేశారు.
బిసి లకు కొత్తలెక్కలు, ఎస్సీ లకు పాత లెక్కలు ఎందుకు, జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ కు అన్ని ఉపాకులాలలు మాల, మాదిగ లతో సంబంధం లేకుండా ప్రత్యేక విభాగంలో ఉంచమని కోరాము, కానీ కమీషన్ అందుకు భిన్నంగా వ్యవహారించింది ఎవరి ప్రయోజనం కోసం, ఉపాకులాలు మాల మాదిగ లతో సమానంగా పోటీ పడగలరా.. అటువంటప్పుడు వారితో ఎందుకు చేర్చారు.మా జానాభా ఆధారంగా మా వాటా ఇవ్వకుండా ఎందుకు మా గొంతు నొక్కారు..? 2024 లెక్కలు ఎందుకు బహిర్గతం చేయలేదు..?సుప్రీం కోర్టు నిబంధనలకు అనుగుణంగా కమీషన్ నడుచుకుంటే ఉద్యోగ,



రాజకీయ రంగాలలో మా స్థిగతులను, వెనుక బాటు తనాన్ని ఎందుకు పరిగణన లోకి తీసుకోలేదు...?
ఎస్సీ ఉపకులలకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 2024 జనాభా లెక్కల ప్రకారం మా గోసంగీ కులానికి న్యాయం చేయాలని
ప్రభుత్వం కోరుతున్నాం మాల మాదిగ లతో పోటీ పడే స్థితి కి ఇంకా ఉపకులాలు ఎదగలేవని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాం.

# సీసీఎస్ పోలీసులకు చిక్కిన గుట్కా వాహనం

● మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**మహదేవపూర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** సిసిఎస్ పోలీస్ టీంకు చిక్కిన గుట్కా వాహనాని మహదేవపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిసిఎస్ స్పెషల్ పోలీస్ టీం జే శంకర్ తెలిపిన సమాచారం మేరకు పైఅధికారుల ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో కలి మహదేవపూర్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపములోని ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అదేక్రమంలో కాటారం వైపు నుండి మహదేవపూర్ వైపు Ac Lb BSVi గూడ్స్ వాహనము B.No TS 08 uj 2948 గలది అనుమానాస్పదంగా వస్తుండగా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో డ్రైవర్ తో పాటు ఇంకొక వ్యక్తివాహనములో ఉన్నారని. ఇద్దరిని సమాచారం అడగగా పాల్తిని సంచులు ఉన్నవి వాటిని విప్పి చూడగా అందులో గుట్కా అంబర్ ప్యాకెట్లు కలవు వెంటనే ఇద్దరు పంచులను పిలిపించి వారి సమక్షంలో ముందుగా డ్రైవర్ను విచారించగా తన పేరు వేల్పుల సంతోష్ తండ్రి వాసుదేవ్ వయస్సు 29 కులము యాదవ్ గ్రామము కళ్యాణ నగర్ గోదావరిఖని నివాసుడనని ఇంకొక వ్యక్తి షేక్ పర్వేజ్ తండ్రి హమీద్ వయస్సు 26. కులము ముస్లిం ఆర్వో గోదావరిఖనివాసుడనని తెలిపి వీటితో మేము అధిక డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మా గోదావరిఖనికి చెందిన చిదిరాళ్ల నాగరాజు తండ్రి తిరుపతి కులం వైశ్య అను అతని వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అవసరము ఉన్నవారికి ఎక్కువ రేట్లకు అమ్ముతామని ఇదే క్రమంలో ఈ రోజు కూడా నాగరాజు వద్ద ఉన్న అంబార్ గుట్కా ప్యాకెట్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి అవసరం ఉన్నవారికి ఎక్కువ రేట్లకి అమ్ముదామని ఈ వాహనంలో రహస్యంగా పెట్టుకుని మాదాపూర్ చుట్టుపక్కల కిరాణం షాపుల వారికి అమ్మదామని వస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు అని తెలిపి మేము కొనుగోలు చేసిన అంబార్ గుట్కా ప్యాకెట్లు ఈ సంచుల్లో ఉన్నవి అని తెలిపినారు. అంబర్ ప్యాకెట్లు 35 సంచులు ఒక్కొక్క సంచిలో 100 ప్యాకెట్లు మొత్తము 3500 ప్యాకెట్లు ఫ్యాన్ మసాలా ప్యాకెట్లు 2600 . టొబాకో బ్యాగ్స్ 13 ఒక్కొక్క సంచులు 200 చొప్పున ప్యాకెట్స్ ఇది విలువ రూపాయిలు మొత్తము 7 లక్షల 92వేల 600 ఉంటుందని ఎలాంటి రసీదు అనుమతి పత్రాలు లేకుండా ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు అని తెలిసి అక్రమ దందా చేస్తున్నారని ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఉత్పత్తులను అమ్ముతున్న సదరు వ్యక్తులపై తగు చర్యలు నిమిత్తం నిందితునితో పాటు స్వాధీన పరచుకున్న సొత్తును మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో స్వాధీన పరిచినట్లు మహదేపూర్ ఎస్సై తెలిపారు.

# పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

● పిఎసి చైర్మన్ అరికెపూడి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి సర్కిల్ ఆయా డివిజన్ల పరిధిలో అనేక పెండింగ్ సమస్యలు నెలకొని ఉన్నాయని, ప్రాధాన్యత క్రమంలో సత్వరమే వాటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలను అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్లోని అనేక ప్రాంతాలలో దీర్ఘకాలికంగా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వాటికి త్వరగా పరిష్కార మార్గం చూపి ప్రజల మన్ననలు పొందాలని అధికారులకు తెలియజేశారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన ఎత్తిచూపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేయాలని మరో మారు చైర్మన్ అరికపూడి పునరుద్ఘాటించారు. కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు, అభివృద్ధి పనుల స్థితిగతులను తెలుసుకోవడానికే అధికారులతో కలిసి తాను సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అరికెపూడి గాంధీ తెలిపారు. రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఎక్కడెక్కడ పెండింగ్లో ఉన్నాయో గుర్తించి ముందుగా వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అరే జిహెచ్ఎంసి అధికారులను కోరారు. అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే చెప్పట్టాలని, యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ఇ శంకర్ నాయక్, ఈఈ దుర్గాప్రసాద్, డిఇలు ఆనంద్, విశాలాక్షి, ఏఇ లు జగదీష్, రషీద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం




**కంగ్టి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కంగ్టి మండలంలోని మురుకుంజల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం శుక్రవారం మూసివేశారు. అంగన్వాడీ టీచర్ లలిత తరుచు అంగన్వాడీ కేంద్ర మూసివెస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్న పిల్లలకు పౌష్టికహారం అందించడం లేదని, నాసిరకం గుడ్లు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. విధులు సక్రమంగా నిర్వహించని అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న 4గురు నిందితులు అరెస్ట్

● బీదర్ నుంచి కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయం
● 4 గురు నిందితుల నుంచి 2. 5 కేజీల గంజాయి, హుండాయ్ ఔరా కారు,
● 5 మొబైల్ ఫోన్ లు, రూ.2500 రూపాయల నగదు సీజ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను అత్తాపూర్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గంజాయి అక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం ప్రకారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో పిల్లర్ నెంబర్ 160 దగ్గర ఉన్న అటవీ శాఖ దగ్గరలో హుండాయ్ హౌరా కారులో ప్రయాణిస్తున్న 4 గురు సులేమాన్ నగర్ కు చెందిన మహమ్మద్ రేహాన్(23) ఎంఎం పహాడీకి చెందిన మహమ్మద్ సమీరుద్దీన్,(23) సులేమాన్ నగర్‌కు చెందిన మిర్ అరాఫత్ అలీ(28) మెహదీపట్నం ఆసిఫ్‌నగర్‌కు చెందిన అద్దుల రవి కుమార్(28) వ్యక్తులను ఆపి పంచాయితీ దారుల సమక్షంలో అట్టి కార్ ను చెక్ చేయగా, కార్ లో సుమారు 2.5 కేజీల గంజాయి తో పట్టుబడ్డారు. గంజాయిని వారు బీదర్ లోని జాఫర్ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసి,ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు పోలీసుల నిర్ధారణలో తెలిపారు. నిందితుల నుంచి 2.5 కేజీల గంజాయి, హుండాయ్ ఔరా కారు, 5 మొబైల్ ఫోన్ లు, రూ.2500 నగదు సీజ్ చేసి, అత్తాపూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నయీమ్ హుస్సైన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వివాహ విందులో ఘర్షణ

● పలువురికి గాయాలు



**పాలకుర్తి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** అది ఒక వివాహ వేడుక. పెళ్లికి వచ్చిన బంధువుల ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటున్నారు. పెళ్లి తంతు ముగియగానే భోజనాల వద్ద ఒకరిని ఒకరు కొట్టుకున్న ఘటన జరిగింది. మండల కేంద్రంలోని మాంగళ్య గార్డెన్లో శుక్రవారం జఫర్గ్ మండలంలోని ఓటులాపురం గ్రామానికి చెందిన సోల్తి స్వరూప, వీరస్వామి కూతురు మాధవిని రాయపర్తి మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి ఉమ. శ్రీనివాస్ గౌడ్ కుమారుడు శ్రావన్ గౌడ్కు జరుగుతున్న వివాహ వేడుకల్లో వివాదం చోటుచేసుకుంది. రుచికరమైన వివాహ విందు మొదలైంది. భోజనాలు చేసేందుకు అందరు సిద్ధమయ్యారు. ముం దు ఉన్నవారు భోజనం చేస్తున్నారు. ఇంతలో భోజనాల వద్ద మొదలైన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారింది. కుర్చిలతో కొటుకునేదాక వచ్చింది. మరికొంత మంది కుర్చీలను గాల్లోకి ఎగిరేశారు. బెంచీలను కాళ్లతో తన్నారు. ఇరు వర్గాలు రెచ్చిపోయారు ఒక దఫలో వంట చేసే గరిటెలతో కూడా కొట్టుకున్నారు, రెజ్లింగ్ తరహాలోనే జరిగింది. పరస్పరం దాడులకు పాల్పడడంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ రెండు గ్రామాలకు చెందిన పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని బంధువులు పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. కొంత మంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ సందర్శించి ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం

● శ్రీవారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కరీంనగర్ మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 8వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 8వ వార్షిక బ్రహ్మోత్సవములలో శుక్రవారం రోజు స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంలో జరిగింది. పండితుల వేదమంత్రోత్సవాల మధ్య .. భాజ భజంత్రీలతో మధ్యాహ్నం 12.15 ని.లకు స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలతో హాజరై స్వామి వారికి సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. వీరితో పాటుగా సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సాయంత్రం 6గంటలకు గరుడ వాహన సేవా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక వంశీయ ధర్మకర్తలు, చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్, అర్చకులు, సిబ్బంది, ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ హోర్డింగ్స్‌ను తొలగించిన హైడ్రా అధికారులు



**శంషాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన 39 హోర్డింగ్ లను శుక్రవారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి హైడ్రాధికారులు తొలగించారు. శంషాబాద్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓడింగ్స్ లను తొలగిస్తున్న పనులను పరిశీలించారు. రంగనాథ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎలాంటి రుసుము మున్సిపాలిటీకి చెల్లించకుండా యదేచ్ఛగా రోడ్డు పక్కనే భారీ ఓడింగ్స్ లను తొలగించాము. శంషాబాద్ మున్సిపాలిటీలో చెరువులు కుంటలు కూడా కబ్జాలైనట్లు తన దృష్టికి వచ్చిందని వాటి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రచారం జోరుగా సాగిస్తున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు సేవే మార్గం అభివృద్ధిదే దేయంగా వస్తున్నానని ఇప్పటివరకు గెలిచిన ఏ ఒక్క నాయకుడు పట్టబద్రులను పట్టించుకోలేదని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే పట్టభద్రుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తినని పట్టబద్రులు ఆలోచించి తమ ఓటుతో సరైన వ్యక్తిని ఎన్నుకొని యువత అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. పదవ తేది సోమవారం రోజున భారీ ర్యాలీతో వెళ్లి తను నామినేషన్‌ని వేస్తున్నానని ఈ కార్యక్రమాన్ని పట్టబద్రులు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు, టీచర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. తను స్వతంత్ర అభ్యర్థిగా వస్తున్నానని తన మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు పాండు, విటల్, గౌతమ్, ప్రభు పటిల్, సిద్ధారెడ్డి, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని భూబాధితులు వినతి




**కొడంగల్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామ శివారులోని 19 సర్వే నంబర్ గల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ అభివృద్ధి పేరుతో మెడికల్, వెటర్నరీ కళాశాల నిర్మాణానికి భూసేకరణ చేసి మెడికల్ కళాశాల నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు ఎకరాకు 10 లక్షలు,ఎకరాకు 125 గజాల ప్లాటు,1 కుటుంబానికి ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం రైతులకు హామీ ఇవ్వడంతో స్వచ్ఛందంగా భూమి ఇచ్చిన రైతులకు నష్టపరిహారం సరిగా ఇవ్వనందుకు నిరసనగా అనేకసార్లు సర్వేలను అడ్డుకోవడం జరిగిందన్నారు.గత 3,4 నెలల నుండి మాకు ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారనీ తమ గోడు వెళ్లబోసుకున్నారు.మాకు సరైన న్యాయం చేసే విధంగా సహాయం చేయాలని మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. భూ బాధితులు ఎరన్ పల్లి శ్రీనివాస్ ,అగ్గనురు మల్లప్ప, అమృతప్ప, పిల్లికండ్ల ఆశమ్మ, దుబ్బ బసప్ప, తెలుగు వెంకటమ్మ, తెలుగు నరసింహులు,వడ్డే బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కాలంలో అనేక హామీలను అమలు చేసిందని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేసి ప్రజారంజకంగా ప్రజా పాలన నడుస్తుందన్నారు.ఏడాది కాంగ్రెస్ పాలనలో వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు.కులగణను, ఆర్థిక సామాజిక సర్వేను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని కొనియాడారు.బిసిల జనాభాను, వారి ఆర్థిక స్థితిగతులను సర్వే చేయడం ద్వారా వారికి రాజ్యాంగ ఫలాలు అందడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ తీసుకొని ముందడుగు వేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణన, ఆర్థిక సర్వేను చేపట్టి, సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రారంభించిందని అన్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నాటి సీఎం కెసిఆర్ ఫాంహౌస్ కే పరిమితమయ్యారని, సచివాలయానికి వచ్చిన దాఖలాలు లేవన్నారు.కాంగ్రెస్ పార్టీకి 135 ఏళ్ల చరిత్ర ఉందని అన్నారు.దేశంలో సంస్కరణలు తీసుకుని వచ్చింది మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని, దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, నరేడ్ల సోమయ్య, ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అవరోధాలు ఉన్నా అభయహస్తం

● హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నాం
● పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
● కొల్లాపూర్‌లో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి జూపల్లి



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో కొల్లాపూర్, పీపనగండ్ల, కోడేరు,పెంట్లవెల్లి మండలాలకు చెందిన 250 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 2 లక్షల లోపు రైతురుణాల మాఫీ, రైతు భరోసా, సన్నాలకు క్వింటాలుకు రూ. 500 బోనస్, రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. . కేసీఆర్ పాలనలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పు చేసిందని, నెలకు రూ, 6500 వడ్డీ కడుతున్నామని, ఇంత అప్పుల భారం ఉన్న దశల వారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అర్హులైన ప్రతి ఒకరు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 30 నామినేషన్లు





## గ్రాడ్యుయేట్స్ స్థానానికి 28 , టీచర్ ఎమ్మెల్సీకి 02

## ఇప్పటి వరకు మొత్తం నామినేషన్లు 58

## పట్టభద్రుల స్థానానికి 49, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 09

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :**

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం మొత్తం 30 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి 28 మంది, ఉపాధ్యాయ స్థానానికి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీకి స్థానానికి..**

కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన దయ్యాల ఓం ప్రకాష్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన డాక్టర్ బండారి రాజ్ కుమార్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వి.నరేందర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం శ్రీరామ్ నగర్ కు చెందిన డాక్టర్ రాపాల రాజు, కరీంనగర్ కోతిరాంపూర్ కు చెందిన న్యాంతాబాద్ జనార్ధన్ పట్టపద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రామచంద్రపూర్ కు చెందిన చిన్నమైల్ అంజిరెడ్డి, కరీంనగర్ భగత్ నగర్ కు చెందిన సంకినేని మధుసూదన్ రావు, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన బక్వాడ బాలాజీ, కరీంనగర్ విద్యానగర్ కు చెందిన మెక్కు హేమలత పటేల్, జగిత్యాల జిల్లా కండ్లపల్లి కి చెందిన చందా సాయికుమార్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి నామినేషన్లు సమర్పించారు. మెదక్ జిల్లా తుఫ్రాన్ కు చెందిన ఎనరెల్లి సాయిబాబా, కరీంనగర్ నగరానికి చెందిన సర్దార్ రవీందర్ సింగ్, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అమరావరంనకు చెందిన దార మనోహర్, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన లింగం కృష్ణ, హనుమకొండ జిల్లా కమలాపూర్ కు చెందిన శనిగరపు రమేష్ బాబు పట్టభద్రుల స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దపెల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక కు చెందిన సిహెచ్ పురుషోత్తం, కరీంనగర్ నగరానికి చెందిన ప్రసన్న హరికృష్ణ, నిర్మల్ పట్టణానికి చెందిన ఎన్.శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాజీపేట మండలం మడికొండకు చెందిన జంక్షన్ బక్క, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన సోమగాని నరేందర్ గ్రాడ్యుయేట్ స్థానానికి నామినేషన్లు సమర్పించారు. మంచిర్యాల జిల్లా గౌతమి నగర్ కు చెందిన జావిద్ అహ్మద్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేతవారిగూడెంనకు చెందిన బడే నరసయ్య,

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మల్లంపేట కు చెందిన అంగ సంపత్ యాదవ్, కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ ముస్తాక్ అలీ, మెదక్ జిల్లా పల్లికోటానుకు చెందిన నాచారం చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన మధనం గంగాధర్, సిద్దిపేటకు చెందిన దేవునూరు రవీందర్, మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన పెద్దపల్లి సత్యనారాయణ పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నామినేషన్ వేశారు.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు**

సిద్దిపేటకు చెందిన వంగ మహేందర్ రెడ్డి, నిజామాబాద్ నగరానికి చెందిన ముత్తారం నరసింహస్వామి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.

**మరో సెట్ నామినేషన్లు**

ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి యాదగిరి శేఖర్ రావు తరఫున రంగు శ్రీనివాస్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇది వరకే నామినేషన్ సమర్పించిన జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్, జగిత్యాల జిల్లా ధర్మపురి కి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల

ఎమ్మెల్సీ స్థానానికి మరో సెట్ నామినేషన్ సమర్పించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి కి చెందిన వేముల విక్రం రెడ్డి, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి మరో సెట్ నామినేషన్ సమర్పించారు. రాపాల రాజు, బక్వాడ బాలాజీ, సాయిబాబా రెండు సెట్ల నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ స్థానానికి ఇదివరకే నామినేషన్ వేసిన మల్కా కొమురయ్య తరఫున మల్కా నవీన్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇదివరకే నామినేషన్ వేసిన వై.అశోక్ కుమార్ మరో సెట్ దాఖలు చేశారు. వంగ మహేందర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ సమర్పించారు.

**07.02.2025 వరకు మొత్తం నామినేషన్లు**

శుక్రవారం నాటికి మొత్తం 58 మంది నామినేషన్లు వేశారు. ఇందులో 49 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ సమర్పించగా 9 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.

# అట్టహాసంగా మహమ్మద్ ముస్తాక్ ఆలీ నామినేషన్

## ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి డాక్టర్ మొహమ్మద్ ముస్తాక్ అలీ



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :**

కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి అభ్యర్థిగా డాక్టర్ మొహమ్మద్ ముస్తాక్ అలీ శుక్రవారం రోజు తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. "గ్రాడ్యుయేట్ల సమస్యలను పరిష్కరించడానికి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నేను ఈ పోటీకి దిగుతున్నాను" అని పేర్కొన్నారు. డాక్టర్ ముస్తాక్ అలీ తన ప్రధాన లక్ష్యాలను వివరిస్తూ.. ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి – యువతకు ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం, విద్యా సంస్కరణలు విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో మెరుగైన వసతులు, పరిశోధన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం, పారదర్శక పాలన గ్రాడ్యుయేట్ల సమస్యలను ప్రభుత్వానికి సమర్థవంతంగా వినిపించడం, శ్రేయస్సు, మద్దతు స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సహాయ పథకాలను మరింత బలోపేతం చేయడం నా లక్ష్యమని తెలిపారు. ఈ ఎన్నిక గ్రాడ్యుయేట్ల భవిష్యత్తును ప్రభావితం చేసే అత్యంత కీలకమైనదని ఆయన తెలిపారు. "మీ ఓటు మీ హక్కు, మీ భవిష్యత్తును నిర్ణయించేది. అందరూ ఓటు హక్కును వినియోగించుకుని, సరైన నాయకత్వాన్ని ఎన్నుకో వాలి" అని డాక్టర్ మొహమ్మద్ ముస్తాక్ అలీ తెలిపారు.

# డైమండ్ జూబ్లీ జంబూరి క్యాంపు పారమిత స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులకు ప్రతిభ అవార్డుల ప్రధానం

**కరీంనగర్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :**



ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయి డైమండ్ జూబ్లీ జంబూరి క్యాంపులో ఐదుగురు మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రదర్శన చేశారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలి పారు. జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో భాగంగా కరీంనగర్ జిల్లా పారమిత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న టి. సాయి వైష్ణవి, కె. శ్రేష్ట , ఎనమిదవ తరగతి చదువుతున్న టి. వైష్ణవి, ఎస్. వర్షిత్, ఎస్. ధనుష్ విద్యార్థులు గైడ్ కెప్టెన్ ఆధ్వర్యంలో తమిళనాడు లో జరిగిన క్యాంపుకు ఎంపిక కావడం జరిగింది. ఇందులో భాగంగా వారం రోజులపాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బి.పి. ఎక్సర్సయిజ్, క్యాంప్ క్రాఫ్ట్, రంగవల్లి, శారీరక సామర్థ్య పరీక్షలు మొదలగు పోటీలలో పాల్గొన్నారు. ఇట్టి పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి అభినందించారు. జంబూరి క్యాంపులో పాల్గొన్న పారమిత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, గైడ్ కెప్టెన్ రజిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను అభినందించారు.

# యుజిసిపై తాము ఉద్యమిస్తూనే ఉంటాం

**ముసాయిదాపై తర్వాతి సమావేశం కేరళలో.. మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**మంథని (జనంసాక్షి) :**



ఉన్నత విద్యపై రాష్ట్ర అధికారాలను నియంత్రించే యుజిసి నిబంధనల ముసాయిదా-2025 ను ఉపసంహరించుకునేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పోరాడుతుందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ నెల 5 న బెంగళూరులో 6 రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశం దీనిపై సంయుక్త తీర్మానం చేసి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను పంపించింది. ఈ అంశంపై త్వరలో కేరళలో మరో సారి సమావేశం కానున్నట్టు శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీధర్ బాబు తెలిపారు. రాహుల్ గాంధీ గురువారం దిల్లీలో డిఎంకె నేతలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి ముసాయిదాలో మార్పులు చేయడం లేదా ఉపసంహరించుకునేంత వరకూ తాము ఉద్యమిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తోందని, అయినా కేంద్రం తమ అధికారాలను లాక్కోవాలని చూడటం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని శ్రీధర్ బాబు ఆక్షేపించారు. జమ్మూ కశ్మీర్ కూడా తమతో కలిసి రావడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్టు ఆయన వివరించారు. డిగ్రీ ప్రవేశాలకు జాతీయ స్థాయిలో ఎంట్రన్స్ నిర్వహించాలనుకోవడం విద్యార్థులను కళాశాల విద్యకు దూరం చేసే ప్రయత్నమని ఆయన దుయ్యబట్టారు. డిగ్రీ చదివే వయసున్న యువతలో జాతీయ సరాసరి ప్రకారం నూటికి 28 మంది మాత్రమే కళాశాలల్లో చేరుతున్నారని, రాష్ట్రంలో ఇది 40 శాతం ఉందని తెలిపారు. ఎంట్రెన్స్ లాంటి నిబంధన వల్ల ఉత్తీర్ణులు కాలేమన్న ఆందోళనతో మరింత ఎక్కువ మంది ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండా అధికారాలను పూర్తిగా తన చేతిలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమని శ్రీధర్ బాబు అన్నారు. ఈ అంశపై రాష్ట్రం నిరసనను తెలియజేస్తూ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర విద్యామంత్రికి లేఖ రాసారని తెలిపారు. రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, తమ అభిప్రాయాల ప్రకారం ముసాయిదాలో మార్పులు చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని వెల్లడించారు.

# ఆదర్శ వనిత రమాబాయి అంబేద్కర్

**మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాంప్రకాష్**

**వనపర్తి,ఫిబ్రవరి07 (జనంసాక్షి):**సంఘసేవకురాలైన రమాబాయి అంబేద్కర్ ఆదర్శ వనితని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాంప్రకాష్ కొనియాడారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో మహాసాధ్వి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతిని ఘనంగా నిర్వహించారు .మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత, పేదల పెన్నిధి, ప్రపంచ మేధావి, భారత సమాజ ధర్మాన్ని ప్రశ్నించి, నిలదీసి సమధర్మం సమన్యాయం ఏర్పాటుచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అర్ధాంగి రమాబాయి అంబేద్కర్ అని గుర్తు చేశారు. మహాసాధ్వి, త్యాగశీలి మాత రమాబాయి ధైర్య సాహసంతో, సహనం కోల్పోకుండా కష్టకాలంలో అంబేద్కర్ మహనీయునికి తాను కష్టపడి పనిచేసి, వచ్చిన డబ్బుతో విదేశాల్లో ఉన్నత విద్యను చదువుకోడానికి అంబేద్కర్ కు కు సహాయసహకారాలు అందించిన మానవతామూర్తి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కవి, పండితుడు బూరోజు గిరిరాజ చారి, వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, జిల్లా ఎస్సీ ఎస్టీమానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా కన్వీనర్ బాలేమియ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటస్వామి, శివశంకర్,రెడ్డి సేవాసమితి నాయకుడు రఘునాథ్ రెడ్డి, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్, బేడ, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి నాయకుడు సతీష్ పాల్గొన్నారు .

# హల్దీ వాగు నుండి తూప్రాన్ చెరువులోకి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం

**తూప్రాన్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి ):**



కొండ పోచమ్మ రిజర్వాయర్ నుండి హల్దీ వాగు లోకి నీరు రావడంతో తూప్రాన్ శివార్లో గల తూప్రాన్ చెరువులోకి వెళ్లి గద్దర్ లెఫ్ట్ ఇరిగేషన్ మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ప్రారంభించారు తూప్రాన్ పట్టణంలో భూగర్భ జలాల స్థాయిని పెంచడం కోసం నిర్మించిన గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ నుండి నీటిని పంపింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా , పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, జిన్న భగవాన్ రెడ్డి బొల్లు నాగులు, తిమ్మాపురం నరసింహులు మామిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నర్సాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బస

**నర్సాపూర్, ఫిబ్రవరి 7(జనం సాక్షి)**



నర్సాపూర్ పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బస చేశారు. జిల్లా కలెక్టర్ ముందుగా విద్యార్థులకు సరఫరా అవుతున్న బియ్యము, కూరగాయలు, గుడ్లు, నూనె ఇతర సరుకులను పరిశీలించారు. అనంతరం వంట గదిలోకి వెళ్లి విద్యార్థులకు వడ్డించే అన్నం, పప్పు సాంబార్ కూరగాయల రుచిని చూసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజనం తరువాత విద్యార్థుల తో చదువుపై చర్చించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలతో పాటు వసతి గృహాల్లో తమిళ్ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న 105 వసతి గ్రహాల్లో అందివ్వడంతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అధికారులు ప్రతి హాస్టల్లో అప్పుడప్పుడు బస చేయడంతో పాటు సౌకర్యాలు కల్పించడంతో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు చెప్పారు. నర్సాపూర్ లోని గిరిజన గురుకుల పాఠశాలలో 540 విద్యార్థులు వసతి పొందుతున్నారని తెలిపారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిలో ఆత్మ సైర్యం నింపాలని బోధన సిబ్బంది సూచించారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయలను అందిపుచ్చుకొని కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బస చేశారు. కలెక్టర్ వెంట నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, ఆర్ఐ సిద్దిరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# యువకులు క్రీడారంగంలో రాణించాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



ఊట్కూరు మండలం అవసలోని పల్లి గ్రామంలో నిర్వహించిన అవసలోని పల్లి ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు రోహిత్ లెవెన్ మరియు విరాట్ కోహ్లీ 18 మధ్య జరిగింది ఇందులో భాగంగా విరాట్ కోహ్లీ 18 మొదటి విజేతగా నిలిచింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆదిత్య పర శ్రీ స్వామి మొదటి జట్టుకు 50 వేల రూపాయలు మరియు బండ్ల లక్ష్మి కాంత్ రెడ్డి రెండో విజేత జట్టుకు 30 వేల రూపాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన క్రీడాభిమానులను టోర్నమెంట్ నిర్వాహకులు నరసింహ రవికుమార్ నరేష్ అభినందించారు

# నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేసిన 20 వాహనాలు సీజ్



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి7(జనంసాక్షి)**

మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుపడితే వారితో పాటు టూ వీలర్ రిజిస్ట్రేషన్ యజమానులపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం చింతల్ మెట్ చౌరస్తాలో రోడ్డులో లా ఆర్డర్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ లేని, మైనర్ డ్రైవింగ్ చేస్తూ ఇతర ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా పాల్పడుతున్న వారిని తనిఖీ చేసి 20 వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు.

# ఐలాపూర్‌లో రంగనాథ్ పర్యటన

**పటాన్‌చెరు:** సంగారెడ్డి జిల్లా ఐలాపూర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం పర్యటించారు. స్థానికంగా ఉన్న ఓ ఎ÷–లాట్ అసోసియేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగనాథ్ అక్కడికి వెళ్లారు. తమ ప్లాట్లు కబ్జా చేస్తున్నారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఐలాపూర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్.. బాధితుల సమస్యలు విన్నారు. ఈ క్రమంలో హైకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకోవడంతో వారిద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం రంగనాథ్ స్పందిస్తూ.. 'భయభ్రాంతులకు గురి చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు ఉంది.

రెండు వారాల్లో లోతుగా పరిశీలించి ఇరువర్గాలు చెప్పింది వింటాం. కోర్టు పరిధిలో ఉన్న అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటాం. అన్ని అంశాలను పరిశీలించి 2 నెలల్లో సమస్యను పరిష్కరిస్తాం' అని తెలిపారు.

# సింగరేణి బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు

**జనరల్ అసిస్టెంట్ త్వరలోనే ఉత్తర్వులు**

**వెల్లడించిన బిఎమ్మెస్ నేత యాదగిరి సత్తయ్య**

**(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ అనే డిజిగ్నేషన్ సింగరేణి పరిశ్రమ చరిత్రలో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతు సామాజికంగా సమాజంలో యాజమాన్య ప్రతినిధులు ఏ జనరల్ మజ్దూర్ ఇటు రావయ్యా, ఆ మజ్దూర్ వాన్ని మంచినీళ్ల తెమ్మనవయ్యా అంటూ సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవత్సరాల తరబడి సమాజంలో ఇబ్బంది పెడుతూ కార్మిక బస్తీలలో కూడా తోటి కార్మికులతో అనేక అవస్థలు పడుతూ పిల్లలు చదువుకునే కార్పొరేట్ కాలేజీలలో సోషల్ స్టేటస్ పేరుతోటి తోటి కార్మికుని పిల్లలను అవమానపరుస్తూ జరుగుతున్న అసమానతను సింగరేణి పర్యటనలో గుర్తించిన కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుల ఆదేశాల మేరకు తేది 06.02.2024 జైసల్మార్ రాజస్థాన్ లో జరిగిన 2వ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య సుదీర్ఘంగా కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించి బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ వెంటనే రద్దు చేస్తూ పరిశ్రమలలో గౌరవప్రదమైన తోటి కార్మికులతో ఉండే విధంగా "జనరల్ అసిస్టెంట్ గా"మారుస్తూ ఒప్పందం జరిగిన అమలుపై జాప్యం చేస్తున్న ఓల్డ్ ఇండియా యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడి అమలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కొత్త కాపు లక్ష్మారెడ్డి కోరడం వెంటనే స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులు అమలు చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేస్తామని తెలిపినారు సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికులు సంస్థ పుట్టిన నుండి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని గమనించాలని విజ్ఞప్తి చేసారు.

సింగరేణి వ్యాప్తంగా సంస్థపరంగా సోషల్ స్టేటస్ పెంచుతూ గౌరవప్రదమైన డిసిగ్నేషన్ చారిత్రాత్మకమైన మార్పు, ఒప్పందం అని, గనులలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికులు సంబరాలు సంబరాలు అంటే విధముగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసారు. డొనికెల రమేష్ ఏరియా ఉపాధ్యక్షులు, గుర్రం ప్రదీప్ కుమార్ ఏరియా కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మందమర్రి ఏరియా, తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల ప్లాట్ల స్థలాలను పరిశీలించిన సిపిఎం ప్రతినిధి బృందం



**జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 7(జనంసాక్షి )**

పట్టణంలోని హైదరాబాదు రోడ్డును ఆనుకొని ఏకశిలా పెట్రోల్ పంపు ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 326, 328, 329 సర్వే నెంబర్లలోని నాలు ఎకరాల 30 గుంటల చేనేత కార్మికులకు సంబంధించిన ప్లాట్ల వెంచర్ స్థలాన్ని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి సీనియర్ నాయకులు ఎండి దస్తగిర్ జిల్లా కమిటీ సభ్యులు సుంచూ విజేందర్ ప్రతినిధి బృందం సందర్శించి పరిశీలించినది. రూపాయి రూపాయి కూడా పెట్టుకుని జాగను కొనుక్కొని భవిష్యత్తుకు పిల్లలకు ఉపయోగపడతాయని కొనుక్కున్న ప్లాట్లు ఇవాళ కోల్పోయి దిక్కుతోదని స్థితిలో ఉంటున్నామని ఆవేదన వెల్లుబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్ మాట్లాడుతూ 1994లో చేనేత కార్మికులు స్థలం కొని ప్రభుత్వానికి ఇచ్చి మరల అదే స్థలాన్ని పట్టాలు పొంది మనిషికి ఒక్కంటికి 120 గజాల చొప్పున పట్టా సర్టిఫికెట్లు పొందిన విషయము తెలిసిందే. కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన భూమాఫియా వల్ల పేద చేనేత కార్మికులు కొంతమంది వారి స్థలాలు వారు ఉంచుకున్నారన్నారు. కొంతమంది అమ్ముకుంటే ఎంతో మంది పేదలు కొనుక్కున్నారని అదే అదే జాగ నుండి ఇవాళ రోడ్డు పోతున్న సందర్భంగా పేదలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. అలాగే ప్రైవేటు వెంచర్లలో పేదలు మధ్య తరగతి ప్రజలు రైతులు కొనుక్కున్న ప్లాట్ల లోంచి బైపాస్ రోడ్డు ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు లో ప్లాట్లు వందలాదిమంది కోల్పోతున్నారు అన్నారు. దీని కోసం జిల్లా కలెక్టర్ స్పందించి మొత్తం ఈభూమిని ప్రభుత్వ సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి నాలుగు ఎకరాల 30 గుంటలకు హద్దులు ఫిక్స్ చేసి 1994 లో ప్రభుత్వం చేసిన లేఔట్ ప్రకారంగా బాధితులకు ప్లాట్లు ఇచ్చి రోడ్డులో జాగా కోల్పోతున్న వాళ్లకు నేటి బహిరంగ మార్కెట్ వాల్యూ ప్రకారం అలాగే హైదరాబాద్ రోడ్డు 163 నుండి రైల్వే ట్రాక్ వరకు జనగామ శివారులో ప్రైవేటు వెంచర్లలో భూమిని కోల్పోతున్న ప్లాట్ల యజమానులకు నాలా కన్వర్షన్ లేఅవుట్ నిబంధన కొర్రీలు పెట్టకుండా 15వేల రూపాయలు గజానికి ఒక్కరికి బహిరంగ మార్కెట్ ప్రకారం కట్టి ఇవ్వాలని సిపిఎం ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది.

# భయం గుప్పిట్లో కస్తూర్బా స్టూడెంట్స్

**38మంది పిల్లలను చితకబాదిన టీచర్**

**కొంతమందికి తీవ్రగాయాలు**

**విచారణ చేపట్టిన డీఈఓ**

**భూపాలపల్లి, ఫిబ్రవరి 07(జనంసాక్షి):**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్టూడెంట్స్ భయం గుప్పిట్లో మసలుతున్నారు. విద్యాలయంలోని 38మంది పిల్లలను ఒక టీచర్ కర్రతో చితకబాధినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం డీఈఓ దృష్టికి వెళ్లగా రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.

**వివరాల్లోకి వెళితే..**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం రాత్రి కిటికీలోనుంచి బయట వారితో మాట్లాడుతున్నారని చెప్పి పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ టీచర్ 9వ తరగతి చదువుతున్న 38 మంది విద్యార్థినిలపై విచక్షణ రహితంగా కంక కర్రతో కొట్టగా, పలువురు విద్యార్థినులకు తీవ్రంగా గాయాలయ్యాయి. వద్దని ఎంత చెప్పినా వినకుండా పేద పిల్లలపై టీచర్ తన ప్రతాపాన్ని ప్రదర్శించడంతో భయంతో స్టూడెంట్స్ వణుకుతున్నారు. స్థానిక విద్యాలయంలో పనిచేసే టీచర్స్, అందులో పని చేస్తున్న సిబ్బంది కూడా స్టూడెంట్స్ ను బయటకు చెప్పుకోలేని విధంగా బండ బూతులు తిడుతున్నారని, చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు పలువురు విద్యార్థినులు వాపోతున్నారు. టీచర్ కొట్టిన దెబ్బలకు రిషిత అనే విద్యార్థికి తీవ్రంగా గాయాలు కాగా స్థానిక ఆసుపత్రులో చేర్పించి చికిత్స అందించారు. మరికొంత మంది స్టూడెంట్స్ రమ్య, సోనీ, సాయి హర్షిత అనే విద్యార్థినులకు కూడా గాయాలై చేతి మట్టలు వాపు వచ్చినా, హాస్టల్ లోనే ఉన్నారు. ఈ విషయం తెలిసిన డీఈఓ రాజేందర్ శుక్రవారం కస్తూర్బా హాస్టల్ ను సందర్శించి జరిగిన సంఘటనపై స్టూడెంట్స్ ను అడిగి వివరాలు సేకరించారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఈఓ రాజేందర్ తెలిపారు.








# ఘనంగా విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు



**కళాకారులతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించిన కలెక్టర్ ప్రావిణ్య**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనం సాక్షి)**

: హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సంగీత, నృత్య కార్యక్రమాల్ని నిర్వహించారు. త్యాగరాజ ఆరాధన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా పాల్గొని హైదరాబాద్ నుండి వచ్చిన కళాకారులతో పాటు స్థానిక కళాకారులు, కళాశాల అధ్యాపక బృందంతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించారు. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన పలువురు కళాకారులతో పాటు స్థానిక కళాకారులు పలు త్యాగరాజ కీర్తనలు ఆలపించగా కలెక్టర్ తిలకించారు.

స్థానిక కళాకారులతో పాటు హైదరాబాద్ కు చెందిన కళాకారులు త్యాగరాజ కీర్తనలు ఆలపించి సంగీత అభిమానులను అలరింపజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న కళాకారులందరికీ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులందరికీ స్వర్ణోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు. విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ నాద్గొడ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, అనుముల యోష , హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓని విజయ్, తదితరులతోపాటు కళాకారులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

**అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి.**

**ములుగు ప్రతినిధి, జనవరి 07 (జనంసాక్షి) :**

పిల్లల భవిష్యత్తే ఈ దేశ భవిష్యత్ అని, పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి. అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖను, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ఎస్సీడీఎస్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని టెన్త్ ఫిబ్రవరి జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్నీ విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ ఫిబ్రవరి10వ తేదీన నులిపురుగుల నివారణ దినంగా టాబ్లెట్లు మింగిస్తామని, ఫిబ్రవరి 17న మాసపు రౌండ్ ద్వారా 10న హాజరైన పిల్లలకు అర్బెండజోల్ గోలీలను మింగిస్తామని తెలిపారు. అంగన్వాడీ, ఇంటర్మీడియట్ పాఠశాలలలో మొత్తం ములుగు జిల్లాలో ఒకటి (1-19)నుండి 19 సంవత్సరాల లోపు 73,244 పిల్లలు ఉన్నారని, మీరందరికి ఆల్బెండజోల్ మందు బిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అంగన్వాడీలకు పాఠశాలల కళాశాలలకు పంపిణీ చేస్తామని తెలిపారు. మిడ్ డే మిల్ అయిన తర్వాత ఈ ఆల్బెండజోల్ మందులను మింగిస్తామని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతం మీద ఆల్బెండజోల్ మింగించే, పిల్లలలో పెరిగే గోళ్లను ఎప్పటికప్పుడు తొలగించాలని, భోజనానికి ముందు, మలమూత్ర విసర్జన అయిన తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, మలమూత్రాలకు వెళ్లేటప్పుడు పాదరక్షకులు ధరించాలని అవగాహన కార్యక్రమంలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (డిఆర్ఓ) వెంకటేష్, వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఎస్సీ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ మైనారిటీ వెల్ఫేర్ ఐసిడిఎస్ మొదలగు లైన్ డిపార్ట్మెంట్ల జిల్లా అధికారులు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణసంపత్ రావు, దుర్గారావు పాల్గొన్నారు.



## పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించండి

**రూ.1109164 పన్ను చెల్లించిన కాసం ఫ్యాషన్స్ యాజమాన్యం**

**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 7(జనంసాక్షి)**




పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు.బల్దియా పరిధి హంటర్ రోడ్ లోగల కాసం ఫ్యాషన్స్ యాజమాన్యం ఆస్తి పన్ను రూ.1109164 పన్ను చెల్లింపు కు చెందిన చెక్ ను సదరు యాజమాన్యం శుక్రవారం అదనపు కమిషనర్ కు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని వివిధ వాణిజ్య సంస్థలు , గృహాలు వారి ప్రాపర్టీ పన్నులు విధి గా చెల్లించి కార్పొరేషన్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి షెహజాది బేగం,ఆర్ ఐ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వనం వీడి జనంలోకి రావాలి

**జిల్లా ఎస్పీ డి.శ్రీనివాసరావు**

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**



అడవిలో ఉండి సాధించేదేమీ లేదని, లొంగిపోయి తమ కుటుంబంతో జీవించాలని జిల్లా ఎస్పి డి.శ్రీనివాసరావు అన్నారు. పెంచికల్ పేట మండలంలోని అగర్ గూడా గ్రామానికి చెందిన, మావోయిస్టు సభ్యురాలు, చౌదరి. అంకు బాయి, అలియాస్ అనిత, కుటుంబ సభ్యులను శుక్రవారం జిల్లా, ఎస్.పి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మావోయిస్టుల్లో ఉండి, సాధించేది ఏమీ లేదని, లొంగిపోతే ఆమెపై ఉన్న రివార్డుతో పాటు అన్నివిధాలుగా ప్రభుత్వం నుండి, ఆదుకుంటామని తమ కుటుంబ సభ్యులతో అన్నారు.తమ సోదరిని ఎలాగైనా లొంగిపోయేలా చూడాలని చౌదరి చిన్నన్నకు చెప్పారు. అంకుబాయి కుటుంబానికి దుస్తులతో పాటు, నిత్యావసర సరుకులను పోలీసుల ఆధ్వర్యంలో అందజేశారు. యువకులు మావోయిస్టుల బూటకపు మాటలు నమ్మవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్, డిఎస్పి రామనుజం, రూరల్ సీఐ, శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, పెంచికల్ పేట్, ఎస్.ఐ. కొమురయ్య, ఆర్ఎస్ఐ ఓదేలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో బైక్, 4.5 లక్షలు చోరీ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**



: బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఇద్దరు అగంతకులు రెచ్చిపోయి అక్కడ నిలిపి ఉంచిన బైక్ లో ఉన్న రూ 4.40 లక్షలను ఎత్తుకెళ్లారు. బెల్లంపల్లి మండలం బట్వాన్పల్లి గ్రామానికి చెందిన దుర్గం వెంకటస్వామి అనే వ్యక్తి శుక్రవారం తన అన్న కూతురు పెళ్లి ఉండడంతో బెల్లంపల్లి ఎస్బిఐ బ్యాంకులో నాలుగు లక్షల నలభై వేలు డ్రా చేశాడు. నగదు తన బైక్ ట్యాంక్ కవర్ లో పెట్టుకొని కూరగాయలు కొనేందుకు నూతన కూరగాయల మార్కెట్ వద్దకు వెళ్లాడు. తన బైక్ అక్కడే నిలిపి ఎదురుగా కూరగాయలు కొనుగోలు చేస్తుండగా ఒక్కసారిగా అగంతకులు నెంబరు ప్లేటులేని వాహనంపై అక్కడికి వచ్చి వెంకటస్వామి నిలిపి ఉంచిన బైక్ లో గల రూ 4.40 లక్షలు ఎత్తుకెళ్లిపోయారు. నగదు ఎత్తుకెళ్లిన అగంతకులు బ్యాంకులో డబ్బులు డ్రా చేసిన సమయం నుండి వెంబడిస్తున్నారు. ఈ చిత్రాలు బెల్లంపల్లి బజార్ ఏరియాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. కొత్త కూరగాయల మార్కెట్ భవనం వద్ద బైకుల నుండి నగదు ఎత్తుకెళ్లిన అగంతకులు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై పాత బస్టాండ్ వైపు మెయిన్ రోడ్డుపై వెళ్లిన చిత్రాలు సీసీ కెమెరాకు చిక్కాయి. బాధితుడు దుర్గం వెంకటస్వామి పోలీసులను ఆశ్రయించడంతో వన్ టౌన్ సిఐ నీలాల దేవయ్య ఈ సంఘటనపై తనదైన శైలిలో దర్యాప్తు జరుపుతున్నారు. ఏది ఏమైనా అగంతకులు నగదు ఎత్తుకెళ్లిన తీరు బెల్లంపల్లి పట్టణంలో కలకలం రేపుతోంది.

## సియంఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలి

**అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ.**

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 7 జనం సాక్షి.**



సి యం ఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మిల్లర్లకు ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి లో అయన చాంబర్ నందు ఖరీఫ్ 2024-25 ధాన్యం డెలివరీ పై పాల్గొన్న 37 రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. సి ఎం ఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని ఆయన అన్నారు. సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించి ఇప్పటివరకు ఇవ్వని బ్యాంకు గ్యారెంటీ లను త్వరగా ఇవ్వాలన్నారు.

ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలి ంచాలని డి.టి. లకు సూచించారు.ఈ సమావేశంలో డిఎస్ఓ స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నామినేషన్

**10న భారీ ర్యాలీతో రెండవ సెట్ నామినేషన్**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :**




గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదములు తెలియజేశారు. కాంగ్రెస్ నమ్మకాన్ని నిలబెడతానని, ఫిబ్రవరి 10న రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానని, భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని తెలిపారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిందని కొనియాడారు. పార్టీ పథకాలతో పాటుగా నరేంద్రుడి నవరత్నాలు పేరిట మేనిఫెస్టోతో పట్టభద్రుల వద్దకు చేరుకోబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | శనివారం 8 ఫిబ్రవరి 2025

## ఇథనాల్ వ్యతిరేక పోరాటానికి పాలమూరు వర్సిటీ విద్యార్థి సంఘాల మద్దతు



దీక్షలో మాట్లాడుతున్న బిఆర్ఎస్వి పాలమూరు యూనివర్సిటి కన్వీనర్ భరత్ బాబు



దీక్షలో పాల్గొని నినాదాలు చేస్తున్న ఆయా గ్రామాల మహిళలు, రైతులు

- ఇథనాల్ పరిశ్రమను తరలించాల్సిందేనని డిమాండ్
- 16వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష

**రాజోలి, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** పెద్ద ధన్వాడ గ్రామాల శివారులో పంటపొలాల్లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష 16వ రోజుకు చేరుకుంది. కొన్ని నెలలుగా ప్రజలు వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న నాయకులు, అధికారుల్లో ఎలాంటి చలనం రాకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దీక్షకు పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ నాయకుడు, బిఆర్ఎస్వి గడ్డం భరత్ బాబు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతుల భూముల్లో ఇథనాల్ విషాన్నినింపి భవిష్యత్ తరాలు అనారోగ్యల బారిన పడేటట్టు చేయడం బాధాకరమన్నారు. ఇందుకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామస్తుల పట్టుదల గొప్పదని చివరిదాక ప్రతి ఒక్కరూ పోరాడాలని అన్నారు. ఇథనాల్ కంపెని రద్దు కోసం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారని, వారి మద్దతు పెద్దధన్వాడ గ్రామస్థులకు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇథనాల్ కంపెని రద్దు గురుంచి ఏ మాత్రం మాట్లాడకపోవడం దుర్మార్గమైన విషయమని, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడమే కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. ఇథనాల్ కంపెని రద్దు ఉద్యమంకోసం పాలమూరు యూనివర్సిటీ విద్యార్థుల ఎల్లపుడు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ దీక్షకు వివిధ గ్రామాలకు చెందిన రైతులతో పాటుగా మహిళలు శైలమ్మ, మార్తమ్మ, సుగుణమ్మ, నీలమ్మ, సుప్రియ, రత్నమ్మ, యిర్మీయా, మారెప్ప, అబ్రహం, పౌలు, నారాయణ, గిడ్డారెడ్డి, సత్యారెడ్డి, మార్కు సుధాకర్ రెడ్డి, వెంకటేష్, కార్తీక్, నాగరాజు ఏబీవీపీ జాయింట్ సెక్రెటరీ తిరుపతి, పాలమూరు యూనివర్సిటీ ప్రెసిడెంట్ రామన్ గౌడు, పర్థిపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా







హైదరాబాద్, ఫిబ్రవరి 6 **(జనంసాక్షి) :** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

## ప్రభాకర్‌కు ఏడురోజుల కస్టడీకి పిటీషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** ప్రిజం పబ్ కాల్పుల కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తుండటంతో ప్రభాకర్‌ను ఏడు రోజుల పాటు కస్టడీకి కోరుతూ పిటిషన్ వేశారు పోలీసులు. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరుగనుంది. అలాగే ప్రిజం పబ్ కేసులో సాఫ్ట్‌వేర్ రంజిత్ అరెస్ట్ అయ్యారు. ప్రభాకర్‌కు రంజిత్ బస్సులో పరిచయం అయ్యాడు. ప్రభాకర్‌కు రంజిత్ బ్యాంక్ అకౌంట్‌లు సమకూర్చి హెల్ప్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు కలిసి బీహార్‌కు వెళ్లి గన్స్ కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ప్రభాకర్ అరెస్ట్‌తో పారిపోయిన రంజిత్ ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బత్తుల ప్రభాకర్ చంచల్ గూడ జైలులో ఉన్నాడు. ప్రభాకర్‌ను విచారించాలని పోలీసులు భావిస్తు న్నారు. అతడు చేసిన నేరాలు, నేరచరిత్రను తెలుసు కోవాలనుకున్నారు. 2013 నుంచి నేరాలు చేయడం షురూ చేశాడు బత్తుల ప్రభాకర్. అప్పటి నుంచి వందల చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారుగా 80 నుంచి వంద వరకు బత్తుల ప్రభాకర్‌పై కేసులు ఉన్నాయి. ప్రధానంగా విద్యాలయా లనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డాడు. సుమారు 23 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు ప్రభాకర్. నేరాలు చేసిన సమయంలో పట్టుబడితే తప్పించుకునేందుకు వీలుగా తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ గన్స్‌ను బీహార్ నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అయితే అతడు గన్స్ ఎప్పుడు కొనుగోలు చేశాడు.. గన్స్ కొనుగోలులో సహకరించిన వారు ఎవరు అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. అందుకు అనుగుణంగా బత్తులను కస్టడీకి కోరుతున్నారు పోలీసులు. మరోవైపు కొల్లగొట్టిన సొమ్మునంతా ఎక్కడ దాచాడు.. ఎవరెవరకి ఇచ్చాడనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. ఇక అతడికి ఎవరైనా సహకరిం చారా అనే అంశాలపై కూడా విచారణ జరిపిన పోలీసులకు రంజిత్ పేరు బయటకు వచ్చింది. బత్తుల ప్రభాకర్‌కు రంజిత్ సహకరించినట్లు గుర్తించిన పోలీసు లు.. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రం జిత్ సహకారంతో గన్స్ కొనుగోలు చేసిన నేపథ్యంలో వీరిద్దరికీ ఎవరు సహకరించారు అనే అంశాలపై విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

## నేను లావణ్య ఇంట్లో డ్రగ్స్ అని ఎక్కడా అనలేదు

- డ్రగ్స్ వాడితే పట్టించాలని మాత్రమే తెలిపాను : శేఖర్‌బాషా

హైదరాబాద్, ఫిబ్రవరి 7 **(జనంసాక్షి)** : లావణ్యను డ్రగ్స్ కేసులో ఇరికించాలని ప్రయత్నం చేశారని, అందులో భాగంగానే శేఖర్ బాషా కూడా మస్తాన్ సాయితో ఫోన్‌లో మాట్లాడారంటూ ఆర్జేకు సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో శేఖర్ బాషా మాట్లాడుతూ.. డ్రగ్స్ తీసుకెళ్లి లావణ్య ఇంట్లో పెట్టమని ఎక్కడా చెప్పలేదని.. మస్తాన్ సాయి కాల్ చేసిన సమయంలో డ్రగ్స్ వాడుతున్నట్లైతే కచ్చితంగా పట్టించాలని ఉద్దేశంతోనే కాల్ మాట్లాడినట్లు.. తనకు ఈ అంశంతో ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. లావణ్య ఎన్నోసార్లు అనేక చోట్ల పట్టుబడ్డారని తెలిపారు. తనను ఇరికించారని చెబుతున్న లావణ్య డ్రగ్స్ టెస్టు ఎందుకు చేసుకోవడం లేదని ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో 40రోజుల పాటు జైల్లో ఉన్న లావణ్య అమాయకురాలా అని ప్రశ్నించారు. లావణ్య డ్రగ్ తీసుకుంటుంది అనే విషయాన్ని మస్తాన్ సాయి చెప్పాడని తెలిపారు. లావణ్య గురించి సమాచారం ఇస్తామని మస్తాన్ సాయి చెబితేనే అతడితో ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పారు. అలాగే లక్ష్మీ పడాల గురించి మాట్లాడుతూ.. తనను చంపడానికి ఆమె కుట్ర చేసిందన్నారు. లావణ్యతో ఉంటూ ఆమె తమ్ముడితో స్నేహం చేస్తూ తనను చంపాలని ఎన్నో ప్లాన్‌లు వేశారని చెప్పుకొచ్చారు. లక్ష్మీ పడాల దాదాపు ఏడుగురిపై రేప్ కేసులు పెట్టారని.. అందులో ఎస్పీ కూడా ఉన్నారన్నారు. కోర్టు నుంచి తప్పించుకుని తిరుగుతున్న క్రిమినల్ లక్ష్మీ పడాల అంటూ వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ పెడ్లర్‌తో చేరి తనను చంపడానికి స్కెచ్ వేసిందని వ్యాఖ్యలు చేశారు. ప్రతీ నిర్దోషికి తాను ఆయుధమవుతానని అన్నారు. జానీ మాస్టర్ తనపై అత్యాచారం చేశారనే దానిపై విచారణకు జరుగుతున్న సమయంలో ప్రైవేటు ఆడియోలను శేఖర్ బాషా సోషల్ మీడియాలో వైరల్ చేశారని.. తన ప్రతిష్టకు భంగం వాటిల్లిందంటూ షష్టి వర్మ ఫిర్యాదు చేశారు.

## వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీకి ఇడి షాక్

- హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. హయాగ్రీవ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్ట్‌నర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా ఈడీ తేల్చింది. ప్లాట్లు అమ్మి దాదాపు రూ.150 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో గతేడాది అక్టోబరులో సోదాలు నిర్వహించింది. నకిలీ పత్రాలు సృష్టించే డిజిటల్ పరికరాలు సహా, వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. విశాఖ హయగ్రీవ భూముల్లో జరిగిన కుంభకోణాన్ని ఈడీ బట్టబయలు చేసింది. వృద్ధులు, అనాథలకు సేవ చేయడానికి కేటాయించిన భూముల్ని వైకాపా నేతలు అన్యాక్రాంతం చేసినట్లు దర్యాప్తులో తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కున్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి.. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ దర్యాప్తు చేపట్టింది.

## 400 మంది ట్రైనీలకు లేఆఫ్ ప్రకటన

- ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం

**బెంగళూరు, ఫిబ్రవరి7 (జనంసాక్షి) :** ఫ్రెషర్ల నియామకాల విషయంలో ఆ మధ్య తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇన్ఫోసిస్ ఎట్టకేలకు గతేడాది వారిని విధుల్లోకి తీసుకుంది. అయితే, ఇందులో కొంతమందికి సంస్థ తాజాగా ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. వరుస ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబర్‌లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై వేటు పడినట్లు సమాచారం. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారట. ట్రైనీలను బ్యాచ్‌ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. అయితే, దీనిపై ఇన్ఫోసిస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'ఇది చాలా అన్యాయం. మేం ఫెయిల్ అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారు. ఇప్పుడు మా భవిష్యత్తు కష్టంగా మారింది' అని ఉద్వాసనకు గురైన ఓ ట్రైనీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనెట్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. 2022-23 నియామక ప్రక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది.

## ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగర్జున ఫ్యామిలీ భేటీ అయింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే.. అక్కినేని నాగ చైతన్య హీరోగా నటించిన చిత్రం 'తండేల్' నేడు విడుదల అయింది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. హీరో నాగ చైతన్యను ఇప్పటి వరకు లవర్ బాయ్‌గానే చూసిన అక్కినేని అభిమానులకు తనలోని మరో యాంగిల్‌ను చూపించారు నాగ చైతన్య . పాకిస్థాన్‌లో దొరికిపోయిన జాలరిగా విభిన్న పాత్రల్లో నాగ చైతన్య నటించి అందరిని మెప్పించారు. చందు మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది.

## అట్టహాసంగా ప్రసన్న హరికృష్ణ నామినేషన్

- ఒగ్గుడోలు నృత్యాలు.. డప్పుచప్పుళ్లతో ర్యాలీగా కలెక్టరేట్ వరకు..
- ర్యాలీ పొడవునా నీరాజనం పలికిన గ్రాడ్యుయేట్స్ , నిరుద్యోగులు
- హరికృష్ణకు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గాజుల

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** కరీంనగర్, నిజమాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అనుచరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలి రాగా నామినేషన్ ధాఖలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఓగ్గుడోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలుతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హుజ్ , తెలంగాణ చౌక్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. ర్యాలీకి ముందు ఎస్సారార్ కాలేజీ వద్ద భారీగాతరలి వచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... మీరు ఉన్నరనే భరోసాతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. నామినేషన్ వేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా పాయింట్ వద్ద విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ... తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పట్టభద్రులు, మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైనదని, ఇప్పుడు మౌనం వీడకుంటే ఎప్పటికి మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు. విద్యావ్యాపారం చేసే వ్యక్తులు, ఊసరవెల్లి రంగులు మార్చినట్టు, తోడేలు జింక చర్మం కప్పుకున్నట్లుగా రాజకీయాల్లోకి వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజుల్లో నయా పైసాకూడా తగ్గించలేని వారు ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేస్తామని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని ఉత్తర కుమారుడిలా ప్రగాల్భలు పలుకుతున్నారని ఆయన ఏద్దేవా చేసారు. ఐఐటి, నీట్, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్య అందిస్తున్నమని విద్యార్థుల, వారి తల్లిదండ్రులను పీడించి వేలాధి కోట్ల రూపాయలు ఆస్తులు, బిల్డింగ్‌ల మీద బిల్డింగ్‌లు కట్టిన వ్యక్తులు ఇప్పుడు వాటిని కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పట్టభద్రులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు వాస్తవాలు గమనించాలన్నారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటం చేయడానికే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. మీరు ఇస్తున్న ప్రోత్సాహం నేను ఎన్నటికి మరిచి పోను, మీలో ఒక్కడిగా మీ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పట్టభద్రులకు, నిరుద్యోగులకు మాటిచ్చారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పట్టభద్రులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370